సంపుటం 12 సంచిక 185 రిజిష్టర్ నం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

14—7—1959 హైదరాబాద్ మంగళవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడి ఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

భారతదేశంలో వస్త్రోత్పత్తి

బొంబాయి, జులై 18

తత్రమాన సంవత్సరపు తొలి అయిదు నెలలలో మన దేశంలో వస్త్రోత్పత్తి 2040 మిలియన్ గజాలు, 1957లో తొలి ఐదుమాసాల్లో వస్త్రోత్పత్తి 2290 మిలియన్ గజాలు 1958 తొలి ఐదునెలల్లో 2069 మిలియన్ గజాలు ఉండెను.

ఈ సంవత్సరం జూన్ నెలలో వస్త్రోత్పత్తి 4·3 మిలియన్ గజాలు ఉండవచ్చునని అంచనా వేయబడినది. 1958లో జూన్ నెలలో 405 మిలియన్ గజాలు ఉండెను.

ఇండియాకు పాక్ కొత్త హైకమీషనర్

కొత్తఢిల్లీ, జులై 13: లాహోర్ నుండి ఇక్కడికి భారత దేశానికి కొత్తగా పాక్ హైకమీషనర్ గా నియమింప బడిన డాక్టర్ ఒమర్ హయాత్ మలిక్ వచ్చాడు.

సఫ్దర్ జంగ్ విమానాశ్రయంలో అడుగిడుతూ వీరు తమకు భారతదేశం రావడం సంతోషప్రదంగా ఉన్నదని ఉభయదేశాల స్నేహ సంబంధాలు పెరుగడానికి కృషి చేయగలనని అన్నారు.

డాక్టర్ మలిక్ కు విమానాశ్రయంలో భారత విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ చీఫ్ ఆఫ్ ప్రొటోకోల్ ఆర్-కె- టాండన్ భారత దేశంలోని ఇరాక్ రాయబారి ఖాసింహానన్ పాకిస్తాన్ హైకమీషన్ ఉద్యోగ బృందం స్వాగతమిచ్చారు.

కేరళ ఆందోళనలో అరెస్టులు శిక్షల వివరాలు

అంతాకలిపి 9804 మాత్రమేనని ప్రభుత్వ ప్రకటన

త్రివేండ్రం, జూలై 18

కేరళలోని ప్రస్తుత ఆందోళన సందర్భంగా 9804 మంది ప్రాసిక్యూట్ చేయబడి వివిధ శిక్షలు వేయబడి జైళ్ళకు పంపబడినారు.

ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు రవాణా బస్సులముందు పికెటింగ్ చేసినవారిపైనే ప్రభుత్వము యీ చర్యను తీసుకున్నది. వీరికి వేయబడిన శిక్షలు కోర్టు లేచేవరకునుండి 2 నెలల ఖైదువరకు కలవు. చాలా మందికి రెండువారాలు లేక అంతకు తక్కువ శిక్షలే వేయబడినవి. రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో ప్రస్తుతం 6వేల మంది యిట్టి స్వల్పకాలిక శిక్షల అనుభవిస్తున్నారు. ఈ వివరాల కేరళ ప్రభుత్వం విడుదల చేసినది.

ఇంతవరకు కేరళ ఆందోళనలో 45 వేలమంది అరెస్టయినారని ప్రతిపక్షాలుచేసిన ప్రకటన సరికాదని పికెటింగ్ చేస్తుండగా పోలీసులు అస్థలాల నుండి తొలగించివేసిన వారిని కలుపుకొని పై సంఖ్యను ప్రతిపక్షాలు ఇచ్చి ఉండవచ్చునని ఒక ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడినది. అరెస్టుచేసి వదలివేయబడినవారే మళ్ళీ మళ్ళీ వచ్చి ఉద్యమంలో పాల్గొంటున్నారని గూడా సూచించబడినది.

నర్మదానది వరదలు

వంతెనమునిగి రాకపోకలబంద్

జబల్‌పూర్, జూలై 18

నర్మదానది పొంగి ప్రవహిస్తున్నది. మండ్లప్రాంతంలో విపరీతమైన వర్షాలు పడినందువలన యీ నదిలో వరదలు ఎక్కువైనవి.

ఫలితంగా జబల్‌పూర్, నాగపూర్ రహదారిలోని నర్మదానదిపై రోడ్డు వంతెన మునిగిపోయింది. రాకపోకలు నిలిచిపోయినవి.

గత 48 గంటలలో అధికవర్షాలతో బాటు పెనుగాలికూడ వీచి అనేకచెట్లు పడిపోయినవి ఇంటిపై కప్పులు ఎగిరిపోయినవి. సుమారు అరంగుళాల వర్షం పడింది.

నగరంలోని కొన్ని ప్రాంతాలలో ఎలక్ట్రిక్ సరఫరా, టెలిఫోన్ సర్వీసు నిలిచిపోవడం జరిగింది.

ముల్తాన్, జీలంజిల్లాల్లో పాతికమంది మృతి

రావి, చీనాబ్ నదుల వరదలవల్ల పాకిస్తాన్‌కు ఘోరవిపత్తు

కరాచీ జులై 18

గతకొన్నిదినాలుగా వరదల్లోఉన్న రావి, చీనాబ్ నదులు నిన్న ప్రమాదస్థాయిని దాటినట్లు అధికారప్రకటన ఒకటి వెల్వడింది. పాకిస్థాన్ ఏర్పడిన తర్వాత యీ రెండునదుల్లో ప్రస్తుతం ప్రవహిస్తున్నంత వరదనీరు ఎన్నడూ లేదట.

ముల్తాన్ జిల్లాలో వరదలనీటివల్ల 200 గ్రామాలు మునిగిపోయాయి, కనీసం 20 మందైనా మరణించిఉంటారని తెలుస్తున్నది.

ఝీలం జిల్లాలో 125 గ్రామాలు ఇంకాముంపుక్రిందనే ఉన్నాయి. నలుగురు చనిపోయారు. 2వేల పశువులు కొట్టుకుపోయాయి, మరో2వేలఇండ్లు కూలిపోయాయి.

సెయిల్ కోటజిల్లాలోకూడ వరదనీరు చాల ప్రదేశాన్ని ఆక్రమించింది.

నాగార్జున సాగర్-శ్రీశైలం డామ్‌లు

ఒకదాని ఎత్తు తగ్గించాలని, రెండవదాని ఎత్తు పెంచాలని గాడ్గిల్ కమిటి సూచన

హైదరాబాద్, జూలై 18

దేశంలోని ప్రణాళికా ప్రాజెక్టుల ప్రగతిని పరిశీలించడానికి భారత ప్రభుత్వంచే నియమింపబడిన గాడ్గిల్ కమిటి నాగార్జున సాగర్ డామ్ యెత్తును 590 అడుగులనుండి 540 అడుగులకు తగ్గించవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి సలహా ఇచ్చినదట.

ఈ కమిటియే రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదలచే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు యెత్తును 400 అడుగులకు పైగా పెంచవలసినదిగా సిఫారసు చేసినది. గాడ్గిల్ కమిటి యీ నెలలోనే ఆంధ్ర ప్రదేశ్ రాజధానిఅగు హైదరాబాద్‌కు వచ్చినది ఈ కమిటీ ప్రతిపాదనల అన్ని దృక్కోణాలనుండి పరిశీలించి తగు నిర్ణయాల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినది.

నాగార్జునసాగర్ డామ్ యెత్తు ఈ ప్రాంతపు వర్షాల అవసరాలు వివిధ ఋతువులలో నదిగమనం మున్నగు అంశాలబట్టి నిర్ణయింపబడినది. అందువల్ల యీ సమయంలో దాని యెత్తు తగ్గించడమంటే సాకల్యంగా అన్ని విషయాల పరిశీలించవలసి రాగలదు. ఇక శ్రీశైలంవద్ద డామ్ యెత్తు 400 అడుగులకు మించి పెంచడానికి వీలులేదు. ఆ విధంగా చేసినచో చాలా సారవంతమైన భూములు నీటిలో మునిగి పోవడం కర్నూల్ పట్టణానికి ప్రమాదం ఏర్పడటం తటస్థించగలదు.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారం

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు స్కీము వర్తింపకుండా నిరోధం

విశాఖపట్టణం, జులై 18

ఆంధ్ర ప్రదేశ్‌లో పెద్ద పరిశ్రమ అందు ఒకటనదగు హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారం ఉద్యోగులు తమ పరిశ్రమకు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు స్కీము వర్తించకుండా విజయవంతంగా యెదుర్కొన గలుగుతున్నారు.

ఉద్యోగుల సంఘ కోర్కెలను పురస్కరించుకొని యీస్కీమును వర్తింపచేయకుండా ఉండటంలో పరిశ్రమ యజమానులు తోడ్పడుతున్నారు.

అంతా జాతీయ కౌన్సిల్ పైనే ఆధారపడి ఉంది

త్రివేండ్రంకు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ వెల్లడి

త్రివేండ్రం, జూలై 18

ఢిల్లీనుండి మద్రాసు, మదురయి మీదుగా నేటి ఉదయము ఇక్కడికితిరిగివచ్చిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళ పరిస్థితిలో యిమిడి ఉన్న అన్ని అంశాలనూ భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ నేటినుండిసమావేశమై పరిశీలిస్తుందనీ, తగుచర్యను సూచిస్తుందనీ అన్నారు.

కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గము రాజీనామా ప్రశ్ననుకూడ జాతీయ కౌన్సిల్ పరిశీలిస్తుందా అని ప్రశ్నించగా ఆయనలా అన్నారు.

రాష్ట్రపతి, ప్రధాని, ఇతరవంతులతో తాను జరిపిన చర్చలను వెల్లడించజాలనని ఆయనన్నారు. జాతీయ కౌన్సిల్ సమావేశము చాల ముఖ్యమైనదన్నారు. తాను ఢిల్లీ నిష్లాలలో జరిపిన చర్చల్ని గురించి పార్టీ సమావేశంలో వివరించగలనన్నారు.

ప్రశ్న: అంటే అంతా జాతీయ కౌన్సిల్ పైనేఆధారపడి ఉంటుందన్న మాట?

జవాబు: అలాగే.

నిష్లాలోనూ, ఢిల్లీలోనూ జరిపిన చర్చల్ని గురించి పదేపదే ప్రశ్నించగా శ్రీ నంబూద్రిపాద్ యిలా అన్నారు: "ఈ చర్చల్ని గురించి మీకేమీ చెప్పలేను; ముఖ్యమైన పార్టీ సమావేశం జరుగబోతుండగా యేమి జరుగనున్నదో నేనెలా చెప్పగలను? కేంద్ర లోక్యం ఉండదని స్పష్టంగా తన అభిప్రాయాన్ని వెల్లడించి ఉన్నారు- కేరళలో కమ్యూనిస్టుపార్టీ భవిష్యత్తును గురించి మరో ప్రశ్నకు జవాబిస్తూ తాము అధికారంలో ఉంటామనే అశిస్తున్నామన్నారు- కేరళలో కొత్తగా ఎన్నికలకు అంగీకరించి వచ్చారా అని ప్రశ్నింపగా శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తుత సమయంలో తానీ వ్యవహారాలు చర్చించదలతలేదని ప్రధానితోను రాష్ట్రపతితోను ఇతర కేంద్ర నాయకులతోను తాను జరిపిన మంతనాల విశేషాలు కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్‌కు నివేదిస్తానని ఆ తరువాత చర్య అప్పుడు నిర్ణయింపబడుతుందనీ తెలిపారు.

కేరళలోని ఆందోళన తగ్గుముఖం పట్టిందట

మధురైలో నంబూద్రిపాద్ వివరణ

మధురై, జూలై 13

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ-ఎం- ఎస్ - నంబూద్రిపాద్ ఢిల్లీ నుండి త్రివేండ్రం వెడుతూ యిక్కడ ఆగినప్పుడు విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళలోని ఆందోళన యిప్పుడు తగ్గుముఖం పట్టిందన్నారు-

కోయంబత్తూరులో యిటీవల శ్రీ పనంపల్లి గోవింద మీనన్ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి యింతవరకూ 8 లేక 9 వేల మంది ప్రజలే శిక్షలు పొందారని చెప్పారు- సుమారు 75 వేలమంది అరెస్టయినట్లు శ్రీగోవింద మీనన్ అన్నారు-] వీరిలో రెండో పారి, మూడోసారి అరెస్టయిన వారు కూడ ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు- ఎన్నడూ రెండువారాలకు మించిన ఖైదుశిక్ష విధించబడలేదు- చాలమందిని పోలీసులు అరుస్టచేసినా తరువాత వారిని విడుదల చేయడం జరిగింది.

కేరళ ప్రభుత్వం 50 వేలమంది కమ్యూనిస్టుల్ని ప్రత్యేక పోలీసులుగా నియమించినదని శ్రీ గోవింద మీనన్ చేసిన ఆరోపణను ప్రస్తావించగా అసలు అలాంటి నియామకమే జరగలేదనీ, జరిగితే మద్రాసు రాష్ట్రంలోగల నియామాల ప్రకారమే జరుగుతుందనీ ఆయనన్నారు- ఏ రాజకీయ పార్టీ పక్షిన్ సభ్యుడూ పోలీసు దళంలో చేర్చుకోబడరాదనే ఆ నియమాల్లో ఒకటి-

ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితి ప్రకారం కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజలనుండి విశ్వాసాన్ని కోరుతుందా అన్న ప్రశ్నకు శ్రీ నంబూద్రిపాద్ "నేనేమీ చెప్పజాలను. నేడు కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశం జరుగబోతుండగా అవిషయాలు చర్చించజాలను" అన్నారు-

కేరళ ప్రభుత్వం తిరిగి చర్చల ప్రతిపక్షాల వారిని ఆహ్వానిస్తుందా అన్న మరో ప్రశ్నకాయన "నాకు తెలియదు" అన్నారు-

కమ్యూనిస్టుపార్టీ జాతీయకౌన్సిల్ సమావేశానంతరం తాను తిరిగి ఢిల్లీ వెళ్ళే పథకం ఏమీలేదని కూడా ఆయన తెలిపారు-

నిన్న మద్రాసులో కూడా శ్రీ నంబూద్రిపాద్ విలేఖరుల గోష్ఠి జరిపారు- తాను ఢిల్లీ వెళ్ళడం విజయవంతమైందనీ కేరళలో కేంద్రలోక్యం ఉండబోదనీ స్పష్టంగా తన అభిప్రాయాన్ని వెల్లడించి ఉన్నారు- కేరళలో కమ్యూనిస్టుపార్టీ భవిష్యత్తును గురించి మరో ప్రశ్నకు జవాబిస్తూ తాము అధికారంలో ఉంటామనే అశిస్తున్నామన్నారు- కేరళలో కొత్తగా ఎన్నికలకు అంగీకరించి వచ్చారా అని ప్రశ్నింపగా శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తుత సమయంలో తానీ వ్యవహారాలు చర్చించదలతలేదని ప్రధానితోను రాష్ట్రపతితోను ఇతర కేంద్ర నాయకులతోను తాను జరిపిన మంతనాల విశేషాలు కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్‌కు నివేదిస్తానని ఆ తరువాత చర్య అప్పుడు నిర్ణయింపబడుతుందనీ తెలిపారు-

జూదగృహంపై దాడి

హైదరాబాద్, జులై 13

జూద చట్టంక్రింద పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పెద్దారెడ్డి నాయకత్వంలో పోలీసులు 12వ తేదీ ఉదయం సుల్తాన్ బజార్ లో 7గురిని అరెస్టుచేశారు- వారిదగ్గరగల రు- 2గ స్వాధీనపర్చుకోబడింది-

ఒరిస్సాకు 8మంది కొత్త మంత్రులు

కటక్, జులై 13

ఒరిస్సా ముఖ్యమంత్రి నబకృష్ణ చౌధరీ సలహాపై ఆ రాష్ట్రగవర్నర్ ఈ రోజున వారిని రాష్ట్ర మంత్రిమండలి సభ్యులుగా నియమించారు:-

సత్యప్రియ మహంతే [కాం] శైలేంద్ర నారాయణ భంజ్‌దేవ్ [కాం] నీలామణిరావురే [కాం] ఉదిత్ ప్రతాప్ శేఖర్‌దేవ్ [గణతంత్ర] బృందావన నాయక్ [కాం] రామప్రసాద్ మిశ్ర [గణతంత్ర పరిషత్] లక్ష్మీప్రసాద్ మిశ్రా [గణతంత్ర పరిషత్] రాజవల్లభమిశ్ర [గణతంత్ర పరిషత్]

రేపు పూరీలోని రాజభవన్‌లో సాయంత్రం నాలుగు గంటలకు ఈ మంత్రుల ప్రమాణ స్వీకారం జరుగుతుంది.

.....

ఇందోర్ ప్రాంతంలో అధిక వర్షాలు

ఏడు ఇండ్లు కూలిపడుట

ఇందోర్, జులై 13

గతరాత్రినుండి ఇందోర్ చాని పరిసర ప్రాంతాలలో అధికంగా వర్షాలు కురుస్తుండటంవల్ల రోడ్డురాకపోకలకు అవరోధం ఏర్పడినది. బొంబాయి ఆగ్రా జాతీయ రహదారి ఇందోర్ భోపాల్ రోడ్లు దెబ్బతిన్నవి. నేటి ఉదయంనుండి ఇందోర్ పట్టణములో ఏడు ఇండ్లు ఇందుఒకటి మూడు అంతస్థులది కూలిపోయినవి. అయితేప్రాణనష్టం ఏమీ కలుగలేదు. అన్ని రోడ్లు వల్లపు ప్రాంతాలు నీట మునిగిపోయినవి. ఈ పట్టణ మధ్యభాగాల నుండి ప్రవహించే ఖాన్‌నది నీటి మట్టము పెరుగుతున్నది. నేటి ఉదయమునుండి 300 టెలిఫోన్ కనెక్షన్‌లు దెబ్బతిన్నవి. నర్మదానదిపై ఖాల్‌ఘాటు వద్దగల రోడ్డులిడ్డిపై మోకాటిలోతు నీరు ప్రవహిస్తున్నది. ఇది ఇందోర్‌కు 60 మైళ్ల దూరాన కలదు. ఈలిడ్డిపై నుండి అన్ని శకటాల రాకపోకలు ఆగిపోయినవి-

.....

ఇథియోపియాకు రష్యాభూరి ఋణం

మాస్కో, జులై 18

తక్కువ వడ్డీతో 400 మిలియన్ రూబుల్ల ఋణాన్ని రష్యా ప్రభుత్వం ఇథియోపియాకు మంజూరు చేసింది. (అంటే 3 కోట్ల 57 లక్షల పౌండ్ల స్టెర్లింగ్ మొత్తమన్నమాట)

ఈ విషయమై గతరాత్రి ఇథియోపియా, రష్యా ప్రభుత్వాల సంయుక్త ప్రకటన వెల్వడింది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కమ్యూనిస్టుపార్టీ ఆరోపణపత్రం

సిద్ధంగాఉ దని శ్రీఘూపేశ్ గుప్త

మధురై, జులై 18

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై రాష్ట్రపతికి సమర్పించవలసిన ఉన్న అభియోగపత్రం సర్వం సంసిద్ధంగా ఉందనీపార్లమెంటులోని కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీఘూపేశ్ గుప్త నేడు ఇక్కడ విమానాశ్రయంలో విలేఖరులతో ప్రసంగిస్తూ తెలిపారు.

రాష్ట్రపతితో ఇంటర్వ్యూకు తాను జులై 23 తర్వాత పర్యాటనను కోరుతూ లేఖవ్రాశాననీ జవాబుకు ఎదురు చూస్తున్నాననీ శ్రీఘూపేశ్ గుప్త అన్నారు.

రాజ్యాంగంలో ప్రత్యేక నిర్దేశాలకు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని శ్రీఘూపేశ్ గుప్త అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహారవిధానంపట్ల నిరసనగా యీ నెలలోనే ఉద్యమం ప్రారంభించబడుతుందని కూడా ఆయన అన్నారు. ఈ ఉద్యమానికై 50 వేల మంది వలంటీర్లను సంసిద్ధం చేయడానికి ఆదేశించారట.

విమాన ప్రమాదంలో యిద్దరికి గాయాలు

కలకత్తా, జులై 13

అస్సాంలోని ఒక తేయాకుతోటకు చెందిన చిన్న విమానంఒకటి. నేటిఉదయం 11 - 30 నిముషాలకు దండం విమానాశ్రయం నుండి బయలుదేరిన వెంటనే ప్రమాదానికి గురయినది పైలట్ కెప్టెన్ డి.కె. చౌదురి, కోపైలట్ ఎం. సి. మిశ్రా గాయపడినారు. వారిని అసుపత్రిలో చేర్చడం జరిగింది బర్డోగాకు వెళ్లవలసిఉన్న ఆ విమానం బాగా పాడయింది.

కేరళ ముస్లింలీగ్ ప్రాతినిధ్య సంస్థకాదు

స్వార్థ రాజకీయవాదుల కూటమి అని ఎర్నాకులం ముస్లిం నిరసన

ఎర్నాకులం, జులై 13

కేరళలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలో కాంగ్రెస్, పి-ఎస్-పి లతో కేరళ రాష్ట్ర ముస్లింలీగ్ చేతులు కలుపుతున్నందుకు స్థానిక ముస్లింలు సమావేశమై తమ విచారాన్ని అభివ్యక్తం చేశారు.

ముస్లింల ప్రయోజనాలకు భంగకరంగా కేరళ ప్రభుత్వం ఏమీ చేయలేదని అందువల్ల ఈ ఆందోళనలో ముస్లింలీగ్ పాల్గొనడం విచారకరమని ఈ సమావేశంలో ఒకతీర్మానం ఆమోదింపబడినది

కేరళ ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం ఉండగలదని ప్రకటన చేస్తూ ఈ ముస్లింలు ఈ రాష్ట్రంలో కేంద్రం తో క్యం చేసుకొనరాదని కోరారు.

ఎర్నాకులంజిల్లా భారత సేవక్ సమాజ్ కన్వీనర్ ఎమ్-కె- అబ్దుల్లా ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కేరళ ముస్లింలీగ్ ముస్లింల ప్రయోజనాల రక్షణకై ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థకాదని రాజకీయంగా స్వార్థప్రయోజనాలుగల ముస్లింల కూటమి అని వ్యాఖ్యానించారు.

డ్రైనేజి ఉద్యోగుల సంఘం

ఒకరోజు సమ్మెకు నిర్ణయం

హైదరాబాద్, జులై 13

హనుమంతరావుకమిటి సిఫారసుల గూర్చి తమ డిమాండ్ల హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమలు జరుపనిచో 17వ తేదీనగాని ఆ తర్వాతగాని ఒక రోజు సమ్మె చేయుటకు ఎ. పి. టి. యు. సి. కి అనుబంధంగా కలదైన్రేజి ఉద్యోగులసంఘం నిర్ణయించుకొన్నది.

ఆఫ్జల్‌గంజ్ చమన్ నుండి మున్సిపల్ కమిషనర్ ఆఫీసువరకు ఈయూనియన్ రేపు ఊరేగింపును తీయగలదు.

నవభారత క్లబ్ పేరుతో ప్రేంనగర్ [ఖయిరతాబాదు]లో శ్రీ కె. నారాయణరాజు అధ్యక్షుడుగా ఒక క్లబ్ ఏర్పడింది.

ఆగస్టులో కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జులై 13

అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీ ఆగస్టు 16, 17 తేదీలలోనూ, తిరిగి సెప్టెంబర్ 24, 25 తేదీలలో సమావేశమవుతుందని నేడిక్కడ ప్రకటించబడినది.

ఆ తర్వాత సెప్టెంబర్ 26 నుండి మూడురోజులపాటు అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం జరుగుతుంది ఆవసరమయితే అది మరో రోజుకు పొడిగించవచ్చు.

ఎ.ఐ.సి.సి సమావేశం బహుశా చండీఘర్‌లో జరగవచ్చు.

ఆగస్టు 8 నుండి 11 వరకూ కాంగ్రెసు ప్లానింగు ఉపసంఘ సమావేశం ఢిల్లీలో జరుగుతుందని కూడ ఆ ప్రకటనలో ఉంది.

కాశ్మీర్‌లో వరదల పరిస్థితి పరిశీలన

నేడేకేంద్రమంత్రిహఫీజ్ మహ్మద్ ఇబ్రాహీంఢిల్లీప్రయాణం

హైదరాబాద్, జులై 13

కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం జమ్ము, కాశ్మీర్‌లోని వరదల పరిస్థితి దృష్ట్యా హైదరాబాద్‌లో మకాంను తగ్గించుకొని రేపు విమానంలో ఢిల్లీ వెళ్ళిపోతున్నారు.జులై16న ఆయన కాశ్మీర్ వెళ్ళి కొన్నిరోజులు అక్కడ ఉంటారు.

నేడిక్కడ ప్రారంభమైన విద్యుచ్ఛక్తి, నీటిపారుదల గోష్ఠిలో ఆయన దేశంలోని వరదల పరిస్థితినిప్రస్తావించి వర్షాలంలో దేశంలోని వివిధప్రాంతాలనుండి తీవ్రమైనవరదలనుగురించి వార్తలు వస్తున్నవన్నారు. కాశ్మీర్ లో పరిస్థితి మరీదారుణంగాఉన్నట్లు సమాచారం చేరింది. అక్కడి వరదపరిస్థితిని స్వయంగా తెలుసుకొనడానికే తాము కాశ్మీర్ వెడుతున్నామన్నారు.

.....

భారతీయ కళా వైభవం

బోన్‌లోని భారత రాయబారి కార్యాలయ వివరణ

ఎచెన్ [ప-జర్మనీ] జూలై 13

బోన్‌లోని భారత రాయబారి కార్యాలయ యిక్కడ భారతీయ కళాప్రదర్శనం ప్రారంభోత్సవానికి హాజరైన ప్రతినిధుల్ని అభ్యర్థిస్తూ భారతీయ లలిత కళలను పరిశీలిస్తే అవి అనేక దేశాల కళా వైభవాన్ని మించి ఉన్నట్లు స్పష్టపడుతుందన్నారు-

అయితే నేటి నాగరిక దేశాలలో భారతీయ కళ అంతగా తెలియదని ఆయనన్నారు-

ప్రాచీన గ్రీకులు ధరించిన దుస్తుల నుండి భారత స్త్రీ ధరించే సాంప్రదాయకమైన చీర రూపొందించబడిందని ఆయనన్నారు.

.....

డర్బన్ లారీప్రమాదంలో నల్గురి భారతీయుల మృతి

డర్బన్, జులై 18

ఒక లారీ వివాహమంటపం నుండి తిరిగి వస్తూ యిక్కడికి 18 మైళ్ళ దూరంలో ఒక గోతిలో పడగా నలుగురుభారతీయులు చనిపోయారు. మరో 29 గురు గాయపడినారు. అందులో 18 మంది తీవ్రంగా గాయపడినారు.

కేరళలో ఆందోళన తగ్గుముఖం పట్టిందట

మధురైలో నంబూద్రిపాద్ వివరణ

మధురై, జులై 13

కేరళ ముఖ్యమంత్రి శ్రీఇ-ఎం- ఎస్ - నంబూద్రిపాద్ ఢిల్లీ నుండి త్రివేండ్రం వెడుతూ యిక్కడ ఆగినప్పుడు విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళలోని ఆందోళన యిప్పుడు తగ్గుముఖం పట్టిందన్నారు-

కోయంబత్తూరులో యిటీవల శ్రీ పనంపల్లి గోవింద మీనన్ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి యింతవరకూ 8 లేక 9 వేల మంది ప్రజలే శిక్షలు పొందారని చెప్పారు- సుమారు 75 వేలమంది అరెస్టయినట్లు శ్రీగోవింద మీనన్ అన్నారు-] వీరిలో రెండో పారి, మూడోసారి అరెస్టయిన వారు కూడ ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు- ఎన్నడూ రెండువారాలకు మించిన ఖైదుశిక్ష విధించబడలేదు- చాలమందిని పోలీసులు అరుస్టచేసినా తరువాత వారిని విడుదల చేయడం జరిగింది.

కేరళ ప్రభుత్వం 50 వేలమంది కమ్యూనిస్టుల్ని ప్రత్యేక పోలీసులుగా నియమించినదని శ్రీ గోవింద మీనన్ చేసిన ఆరోపణను ప్రస్తావించగా అసలు అలాంటి నియామకమే జరగలేదనీ, జరిగితే మద్రాసు రాష్ట్రంలోగల నియామాల ప్రకారమే జరుగుతుందనీ ఆయనన్నారు- ఏ రాజకీయ పార్టీ పక్షిన్ సభ్యుడూ పోలీసు దళంలో చేర్చుకోబడరాదనే ఆ నియమాల్లో ఒకటి-

ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితి ప్రకారం కమ్యూనిస్టు ప్రభుత్వం

శిఖరాగ్ర సమావేశానికి అవరోధం తొలగింపు

బెర్లిన్‌పై మళ్ళీ రష్యా అల్టిమేటం యివ్వదని ఉప ప్రధాని కజలోవ్ ప్రకటన

న్యూయార్క్, జులై 13

ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న సోవియట్ ఉప ప్రధాని ఫ్రోల్ కజలోవ్ తన రెండు వారాల పర్యటనను ముగించుకొని రష్యాకు బయలు దేరుతూ విలేఖరులగోష్ఠి జరిపి బెర్లిన్‌పై ఎట్టి అల్టిమేటంను సోవియట్ యూనియన్ యివ్వదని ప్రకటించి శిఖరాగ్ర సమావేశం జరపడానికిగల ముఖ్య అవరోధాన్ని తొలగించారు అమెరికాతో తన దేశానికిగల విభేదాల్ని శాంతియుత మార్గాలద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

18 నెలలలో ఆ సమస్య పరిష్కారం కావడానికి రష్యా సుముఖంగా ఉన్నదని ఆయనన్నారు. "పశ్చిమ బెర్లిన్‌లోని సైన్యాన్ని తగ్గించడానికి పశ్చిమ రాజ్యాలు ముందు అంగీకరించాలి. పశ్చిమ బెర్లిన్‌లో అణు ఆయుధాలు, రాకెట్లను నెలకొల్పే సంకల్పాన్ని విరమించుకోవాలి" అని ఆయన సూచించారు.

జంటనగరాలలో చౌకధాన్యపు దుకాణాలు

మున్సిపల్ కార్పొరేటర ప్రతినిధి వర్గానికి వ్యవసాయ మంత్రి హామీ

హైదరాబాదు, జులై 13

ప్రభుత్వం నిర్ణయించేరేట్లకు బియ్యం. పంచదార. గోధుమను తమ చౌకధాన్యపు దుకాణాల ద్వారా అమ్మించే బాధ్యత జంటనగరాల మున్సిపల్ కార్పొరేషన్‌లకు అప్పగించబడుతుంది.

జంటనగరాల మున్సిపల్ కార్పొరేటర్ల ప్రతినిధివర్గం రాష్ట్ర వ్యవసాయ మంత్రి వి- తిమ్మారెడ్డిని కలువగా వారికి ఈసమాచారం అందివ్వబడినది-ఈ ప్రతినిధివర్గానికి హైదరాబాదు నికింద్రాబాదునగరాలమేయర్లు కృష్ణస్వామి ముదిరాజు మరియు నారాయణ స్వామిగారలు నాయకత్వం వహించారు- ప్రతినిధి వర్గంలోని మిగతా కార్పొరేటర్లు మల్లికార్జున రావు, సర్దార్ సింగ్, ఎస్-ఆర్-కృష్ణారావు,గోపాల్ రావు. యాదగిరిరావు మనోహర్ రాజ్ సక్సేనా-

.....

కేరళ న్యాయశాఖ మంత్రి శ్రీ వి- ఆర్. కృష్ణఅయ్యర్ నేడిక్కడికి వస్తున్నారు. ఆయన నేటిరాత్రి 7 గంటలకు సరోజినీదేవి హాలులో బహిరంగసభలో ప్రసంగిస్తారు.

శాంతియుతంగా సర్వ సమస్యల పరిష్కారం

అగ రాజ్యాల విదేశాంగ మంత్రులకు భారత ఎం.పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 13

భారత పార్లమెంటు సభ్యులు సుమారు150మందితరఫున శ్రీదివాన్ చమన్‌లాల్ ఎం. పి. [కాంగ్రెసు] నేడు జెనీవాలో ప్రారంభమైన నాల్గు అగ్ర రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశానికి ఒక కేబిల్ పంపుతూ శాంతి, శాంతియుత సహజీవనాన్ని పరిపోషిస్తూ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు-

స్టాక్‌హోంలో శాంతి మహాసభలో పాల్గొనివచ్చిన శ్రీచమన్‌లాల్ విలేఖరులతో 'ముచ్చటిస్తూ శాంతియుత సహజీవన విధానాన్ని రూపొందించుకొని అన్ని వివాదాలనూ శాంతియుతంగా పరిష్కరించుకోవాలని నాల్గు అగ్రరాజ్యాలకూ అక్కడి 19 దేశాల పార్లమెంటు సభ్యులు విజ్ఞప్తి చేశారన్నారు.

ఈ 150 మంది సభ్యులలో అన్ని పార్టీలవారూ ఉన్నారు.

కుక్కలతో మరో రష్యన్ రాకెట్ ప్రయోగం

మాస్కో, జులై 13

రెండు కుక్కలతో రష్యా మరో రాకెట్‌ను రోదసిలోనికి వదలి తిరిగి కుక్కల సురక్షితంగా భూమిపైకిదింపగలిగినది. జులై10వ తేదీన ఈరాకెట్ ప్రయోగింపబడినది. ఈ కుక్కల ఆరోగ్యం బాగానే ఉన్నది.

అమెరికా డెవలప్‌మెంట్ ఫండ్

వాషింగ్‌టన్, జులై 13

ప్రపంచ వ్యాప్తంగా సహాయపడే నిమిత్తం అమెరికా డెవలప్‌మెంట్ లోన్‌ఫండ్‌వారు కేటాయించిన 7650 అక్షల డాలర్లలో సగానికి పైగా ఆఫ్రికా, సమీప ప్రాచ్యం, దక్షిణాసియా దేశాలకు లభించాయి. అభివృద్ధి పొందుతున్న దేశాల ఆర్థికాభ్యుదయం కోసం సహాయపడేందుకు అమెరికా కాంగ్రెసువారు ఏర్పాటు చేసిన కార్యాలయంపేరు డెవలప్‌మెంట్ లోన్‌ఫండ్ (డి-ఎల్-ఎఫ్).

1958 జూన్ 11వ తేదీనాటికి ఆ నాటివరకు ఈ ఫండువారు 87 ఋణాలను ఇవ్వడమో, ఆమోదించడమో జరిగింది. ఈ దేశాలలోని విద్యుత్శక్తి, ప్రయివేటు వ్యవసాయశక్తి ఈ విధంగా ఇచ్చిన అప్పుల మొత్తం 71.83.06.000 డాలర్లు. ఈ ధనం కాక, మరొక 1.32.00.000 డాలర్లు కూడా అప్పులిస్తాడానికి ఆమోదించబడినవి. అభివృద్ధి కార్యక్రమాలకోసం కొన్ని దేశాలకు 3.39.50.000 డాలర్లుఅప్పు ఇస్తానని కూడా ఈ ఫండు ఒప్పుకొన్నది

"1957లో ఈ ఫండు ఏర్పాటు చేయబడినది అనాయాసు అన్ని దేశాలకు కలిపి అది మొత్తం 76.54 56.000 డాలర్లు ఇచ్చింది. రైల్వేలలో కొన్నింటిని ఎలక్ట్రిసిటీతో నడిపేటందుకు కావలసిన సాధనసామగ్రి దిగుమతి చేసుకోడానికి, ఇంకా రైలు మార్గాలను నిర్మించుకోడానికి మరొక మూడున్నరకోట్ల డాలర్లు ఇండియాకు అప్పుఇవ్వబడ్డాయి".

బొంబాయి ప్రభుత్వము

డెయిరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్

బొంబాయి

నాగపూర్ మరియు భారంగాబాద్ ప్రాంతములలోని రిజర్వుడ్ డెయిరీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ క్రింద అసిస్టెంటు డెయిరీ సర్వేయర్ల రెండు తాత్కాలిక పదవులకొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. వేతనపుస్కేలు రు. 81-5-100-8-140- ఇ.బి- 10-200. ఈ పదవులు తాత్కాలికమైనవయినప్పటికి, అవిచ్ఛిన్నముగావుండి అభ్యర్థులు తరువాత డెయిరీ డెవలప్‌మెంట్ పథకములో నియమింపబడెదరు.

యోగ్యతలు: వ్యవసాయములో డిగ్రీ, డెయిరీవర్కు లేక పశుసంవర్ధన లేక డెయిరీయింగ్‌లో డిప్లమా, అనుభవముతో లేక గ్రామీణ ప్రాంతముల యందు డెయిరీసర్వే నిర్వహించు సామర్థ్యము మరియు పాలపథకముల ఆర్గనైజ్ చేయుట. ప్రాంతీయ భాషలలో ఏదయిన ఒక భాష తెలిసియుండవలెను.

వయస్సు: 25 సంవత్సరముల వయస్సు కంటె ఎక్కువ వుండకూడదు. (వెనుకబడ్డ వర్గాలవారికి 30 సంవత్సరములు) ప్రభుత్వోద్యోగులకు పైచు వయస్సు పరిమితి వర్తించదు.

దరఖాస్తులు, డెయిరీ డెవలప్‌మెంట్ కమీషనర్, ఫస్టు ఫ్లోర్, పూర్వపు సెక్రెటేరియట్ బాంబే వారికి 25-7-1959 లోపు అందునట్లు పంపవలెను.

దరఖాస్తుదారుని ఇంటర్‌వ్యూకు పిలిచేయెడల స్వంతఖర్చులపై హాజరుకావలెను.

అమ్మకపు ప్రకటన

రాజూరా సబ్ డివిజన్ యొక్క స్టాండింగ్ కోట్స్ మరియు అడవులలోని చిన్న వస్తువులను 7-8-59 తేదీన చాందాయందు బహిరంగ వేలంలో అమ్మబడును. కొనదలచినవారు అమ్మకపు జహిర్‌నామా మరియు వివరములకొఱకు సబ్‌డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, రాజూరా సబ్-డివిజన్, బొంబాయి రాష్ట్రము వారితో సంప్రదించండి:

సబ్‌డివిజనల్ ఫారెస్టుఆఫీసర్
రాజూరా సబ్‌డివిజన్.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైలు ద్వారా హైదరాబాద్ నుండి న్యూఢిల్లీ మధ్యన నడచు థర్డ్‌క్లాస్ పార్సియల్ వర్కండి పద్దు స్కీమును 1959 జులై 15 వ తేదీ నుండి తీసివేయబడును.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జూలై 14

మంగళ వారము

తెలుగులిపి సంస్కరణము

ఇంతకాలము ప్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తెలుగులిపి సంస్కరణమును గూర్చి పరిశీలించి తగుసూచనలు గావించుటకొరకు నియమించిన సంఘము మరొక నెలలోగా తన నివేదికను సమర్పించవలసి యున్నది. ప్రస్తుతము యీ సంఘముయొక్క సమావేశాలు జరుగుచున్నవని పత్రికావార్తలు తెలుపుచున్నవి. తెలుగులిపి సంస్కరణమునుగూర్చి యీమధ్య పత్రికలలో అనేకులు తమ అభిప్రాయాలను ప్రకటించియున్నారు. ఆ అభిప్రాయాలన్నింటిని యీ సంఘముగమనించవలెనని మేముకోరుచున్నాము.

తెలుగుభాష యెంత మధురమైనదో, తెలుగులిపి అంత సుందరమైనది. అందుచేత యీ లిపి సొంపుకు భంగముకలుగని రీతిగా తెలుగులిపి సంస్కరణము జరుగవలసి యుండును. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో లిపి సంస్కరణను గూర్చి జరిగిన చర్చ సందర్భమున మాట్లాడిన సభ్యులు యీ విషయమై ఉద్ఘాటించి యున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రిగారు తెలుగులిపి సొంపును కాపాడవలెనను అభిప్రాయమును ప్రకటించినట్లు మాకు జ్ఞప్తియున్నది. తెలుగు సీమలోని బహుజనాభిప్రాయముకూడ ఇదియే. లిపి సంస్కరణ సంఘము యీ బహుజనాభిప్రాయమును గుర్తించవలసి యుండును.

ప్రస్తుతము యీ లిపి సంస్కరణయొక్క అవశ్యకత యేమియను ప్రశ్న సహజముగాకలుగుచున్నది. ఈ నాడు తెలుగుభాష రాష్ట్ర పరిపాలనా భాషగా రూపొందవలసిన అవసరము కలదు. హైస్కూలు తరగతులలో తెలుగుద్వారా విద్యా బోధన జరుగుచున్నది. శాసన సభల్లోను స్థానిక పరిపాలనా సంస్థలలోను చాలమట్టుకు తెలుగులో వ్యవహరించుట జరుగుచున్నది. జిల్లా స్థాయి పరిపాలన యైనను తత్క్షణమే పూర్తిగా తెలుగులో జరుగవలసి యుండును. విశ్వవిద్యాలయాలలో వెంటనే కాకపోయినను, మరికొంత కాలము తరువాతనైనను తెలుగుభాష ద్వారా విద్యాబోధన జరుగవలసి యుండును. ఈ పరిస్థితుల వలన తెలుగులిపిసంస్కరణమును గూర్చి ఆలోచించవలసిన ఆవశ్యకతకలిగినది. ఈపరిస్థితులు తెలుగుభాషలో పైపు మరియు సంక్షిప్త లేఖనము యొక్క ఆవశ్యకతను కలుగజేయుచున్నవి. ఈఆవశ్యకతయే లిపి సంస్కరణమును గూర్చిఆలోచించవలసిన అవసరముకలుగజేయుచున్నది. అందుచేతలిపిసంస్కరణసంఘమువారు యీ పరిస్థితులకు, యీ ఆవశ్యకతలకు ప్రధాన ప్రాధాన్యము నీయవలసి యుండును; లిపి సంస్కరణ సంఘము యొక్క నివేదికకు ఇది ప్రధాన ప్రాతిపదిక కావలసి యుండును.

తెలుగు కన్నడములకు ఒకే లిపి కావలెనను వాద మొకటి కలదు. చారిత్రకముగా ఆలోచించినప్పుడు అనేక శతాబ్దాల క్రింద యీ రెండులిపులు ఒకటిగా యుండెనని నిస్సందేహముగా చెప్పవచ్చును. అందుచేత మరొకమారు యీ రెండు లిపులు ఒకటి కావలెనను కోరిక కొందరికి కలుగుట సహజమే. ఆదర్శరీత్యా ఇది అభిలషణీయమే. కాని ఆచరణ రీత్యా ఇది తక్షణమే సాధ్యమగునట్లుతోచుటలేదు. ఈ మార్గమున అధిగమించవలసిన ప్రతిబంధకాలు అనేకము కలవు. ఈ విషయమై మన లిపి సంస్కరణ సంఘము యేమైన సూచనలు గావించినచో, వానిని కన్నడ దేశము, మైసూరు ప్రభుత్వము యెంత వరకు ఆమోదించగలవను ప్రశ్న సహజముగా ఉత్పన్నమగుచున్నది. మన లిపి సంస్కరణ సంఘము సూచనలను ఒకవేళ కన్నడ దేశము మరియు మైసూరు ప్రభుత్వము ఆమోదించక పోయినచో కలుగు పరిస్థితి యేమి, పరిణామము లేమి అను ప్రశ్నలనుగూర్చి కూడ మన లిపి సంస్కరణ సంఘము ఆలోచించవలసి యుండును. కర్ణాటక లిపికన్న తెలుగు లిపి సుందరమైనది; అంతేకాదు, పైపు యంత్రానికి కర్ణాటకలిపికన్న తెలుగులిపి యెక్కువ అనుకూలమైనది. అందుచేత కన్నడ దేశము మరియు మైసూరు ప్రభుత్వము తెలుగులిపిని ఉభయ ప్రాంతాలకు ఏకలిపిగా అంగీకరించుట సంభావ్యము కాగలదు. అట్లు జరిగినప్పుడు ఉభయ ప్రాంతాలకు ఏక లిపి కావలెనను నిర్ణయానికి తెలుగుసీమలో యేవిధమైన ఆక్షేపణ యుండజాలదు. కర్ణాటక లిపికన్న తెలుగులిపి అచ్చుకు, సంక్షిప్తలేఖనానికి, పైపుకు యెక్కువఅనుకూలమైచూచుటకు యెక్కువ సుందరముగానుండును. ఒకవేళ, యీ రెండుభాషలకు ఒకే లిపి కావలెనను ఉత్సాహములో యీ సంఘము కర్ణాటకలిపి ప్రాధాన్యమునకు తెలుగులిపిని అధీనము గావించినచో, అదితెలుగు ప్రజలకు ఆమోద యోగ్యము కాజాలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. అందుచేత ఇటువంటి సూచనయేమైన ఉన్నచో దానిపైన ప్రజాభిప్రాయమును తీసికొనక లిపి సంస్కరణ సంఘమువారు యే విధమైన నిర్ణయమును తీసికొనుట సమంజసము కాజాలదు. నిజానికి, ప్రస్తుతపరిస్థితులలో, యీ రెండుభాషలకు ఏకలిపిని సాధించు విషయమై తొందరపాటు మంచిది కాదు. ఈ విషయమై తత్క్షణ ఆవశ్యకత యేమియును లేదు. ఇది క్రమక్రమముగా, ఉభయప్రాంతాల ప్రజల ఆమోదముతో జరుగవలసిన పని. కావున లిపి సంస్కరణ సంఘము వారు ప్రస్తుతానికి యీ ఏక లిపి సమస్యను అట్లుంచి, ఆధునిక అవసరాల దృష్ట్యా తెలుగు లిపి సంస్కరణ మట్టుకు మాత్రమే తమ పరిశీలనను పరిమితము గావించుట బాగుండగలదు.

భిన్నభాషలకు యేకలిపి సమస్య చాల క్లిష్టమైనది. ఏకభాషా ప్రాంతానికి సంబంధించిన, ఇటువంటిసంఘాలు ఆలోచించవలసిన సమస్య ఇది కాదు. ఇంతకన్న విశాలమయిన ప్రాతినిధ్యము కలిగినసంఘాలు యీ విషయమయి ఆలోచించవలసి యుండును. నిజానికి భారత దేశాని కంతకును ఏకలిపి కావలెనను వాదము కూడ ఒకటి కలదు. ఈ వాదమును మరికొంచెము ముందుకు తీసికొని పోయినచో సమస్తప్రపంచానికి ఏకలిపి కావలెనని వాదించువారు కూడ కలరు. పైపు సంక్షిప్త లేఖనము మొదలైన సమస్త సౌకర్యాలు కలిగిన రోమన్ లిపిని ప్రపంచమంతయును అన్ని భాషలకు ఏక లిపిగా స్వీకరించవలెనని వాదించువారు కలరు. భారత దేశము అంతర్జాతీయ మయిన అంకెలను తీసికొనినది. అంతర్జాతీయమయిన తూనికలను తీసికొనినది. అంతర్జాతీయ మయిన కొలతలను తీసికొనినది. దశాంశ నాణెముల పద్ధతిని ప్రవేశపెట్టినది. ఈ పరిస్థితితో అంతర్జాతీయముగా అధిక ప్రాధాన్యము వ్యాప్తి సౌకర్యములు కలిగిన రోమన్ లిపిని యేల స్వీకరించరాదని ప్రశ్నించువారుకూడ కలరు. చైనాదేశము రోమన్ లిపిని స్వీకరించినది. అయిరోపా అంతయును రోమన్ లిపి వ్యాప్తిలో నున్నది అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, బర్మా, సిలోన్ మొదలైన అనేక దేశాలలో రోమన్ లిపికి ప్రాధాన్యమ కలదు. అందుచేత యీ లిపిని స్వీకరించవలెనని వాదించువారు కలరు.

మొత్తముమీద యీ వాదాలకు అంతములేదు. ఈ వాదాలను గూర్చి తుదినిర్ణయము చేయుటగాని, యీ సమస్యలను పరిష్కారము చేయుటగాని సులభమయిన పనిగాదు. ఒకదానికన్న యెక్కువ భాషలకు యేకలిపి కావలెనను సమస్యనుగూర్చి వాదోపవాదాలను, ఖండన మండనాలను చేయుటకు అపారమయిన అవకాశము కలదు. ఈ రంగములో ప్రవేశించుటవలన, చిక్కులు యెక్కువకలుగును. కాని, తత్క్షణమే ఆచరణ సాధ్యమయిన ప్రతిపాదనలు చేయుట జరుగజాలదు- తెలుగులిపి సంస్కరణ సంఘమువారి సూచనలు తత్క్షణ ఆచరణసాధ్యములై, తెలుగు ప్రజలకుఆమోదయోగ్యములుగా నుండుట మిక్కిలి అవసరము.

వరద నిరోధక పథకాల ఆవశ్యకత

ఈ ఏటివరదల దృష్ట్యా మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తున్నదని కేంద్రమంత్రి శ్రీ ఇబ్రాహిం

పంటలనష్టాన్ని నిరోధించాలని శ్రీ సచార్ ఉద్బోధ

హైదరాబాద్, జూలై 13

దేశంలోని పారిశ్రామిక ప్రాంతాల అవసరాల్ని తీర్చుచున్న నదీ రేవులు నశించి రాకపోకలకు ఉపయోగపడకుండా పోయే ప్రమాదాన్ని నివారించడం అత్యవసరమని కేంద్ర ప్రభుత్వ నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ హాఫిజ్ మహ్మద్ ఇబ్రాహిం నేటి ఉదయం యిక్కడ జూబిలీ హాలులో జరిగిన ఆరవ అఖిలభారత నీటి పారుదల, విద్యుచ్ఛక్తి గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

ఈ ప్రశ్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చాల ముఖ్యమైనదనీ అక్కడ హుగ్లీనదికూడ తగు చర్యల్ని గైకొనకుంటే ఒకోసారి నావికాయానానికి పనికి రాకుండా పోయే ప్రమాదం ఉందనీ ఆయనన్నారు.

అలా నావికా యానానికి పనికి రాకుండా పోయే నదుల్ని బాగుచేసి వాటిని పరిపోషించడం చాల అవసరమని ఆయనన్నారు. పరిశ్రమల అభివృద్ధి విషయంలో యీ పథకం చాల ముఖ్యమైనది.

ఈ గోష్ఠిలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి ప్రాజక్టులతో సంబంధంగల అన్ని రాష్ట్రాల మంత్రులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దేశ పంచవర్ష ప్రణాళికలలో తగు మొత్తం నీటి పారుదల, విద్యుచ్ఛక్తి ప్రాజక్టులకు కేటాయించబడిందని శ్రీ ఇబ్రాహిం అన్నారు. దేశ అభివృద్ధి కార్యక్రమంలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగం వెన్నెముకగా పేర్కొనబడుతున్నది. దేశ ఆర్థికాభ్యున్నతి, సౌభాగ్యం చాల వరకూ అధికోత్పత్తికి నీటి పారుదల అవసరాల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుంది- పెరుగుతున్న ఆహారం, విద్యుచ్ఛక్తి అవసరాల్ని ఆదుకోవడానికేగాక భారీ పరిశ్రమలు, లఘు పరిశ్రమల అవసరాల్ని తీర్చడానికికూడ యిది చాల అవసరం. లఘుపరిశ్రమలు మన ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించి ఉన్నవి.

అనేక పెద్ద బహుళార్థక ప్రాజక్టులు, మీడియం మరియు మైనర్ ప్రాజక్టులు స్వాతంత్ర్యానంతరం చేపట్టబడినవని ఆయనన్నారు. పెద్ద పెద్ద బ్యారేజీలు, డాములు, పవర్ హౌస్‌లు గత రెండు సంవత్సరాలలో ఏర్పడినవి. నవభారత నిర్మాణంలో పురోగమించాలనే మన పట్టుదల కవి నిదర్శనం. అయితేనీటివనరులఅభివృద్ధి విషయమై జరగవలసినపనిచాల ఉంది.

ఈ సంవత్సరం వరదల ఉధృతం వరద నిరోధక ప్రాజక్టుల అవశ్యకతను తెలియజేసున్నదని ఆయనన్నారు. హైడల్ పవర్, నీటిపారుదల, నావికాయానం, వరదనిరోధక పథకాలకు తగిన రిజర్వాయిర్లను నిర్మించడంలో సరియైన దృక్పథం అవసరమని ఆయనన్నారు. ఒక రాష్ట్రంకంటె ఎక్కువ రాష్ట్రాలకు ఉపయోగపడే బహుళార్థక ప్రాజక్టులకు ఎక్కువధనాన్ని కేటాయించవలసి ఉందన్నారు.

నీటి కాలువల నిర్మాణం, నీటి పారుదల సౌకర్యాల సక్రమ వినియోగానికి తగు చర్యల్ని గైకొనాలని ఆయనన్నారు. ఈ అంశాన్ని బాగా పరిశీలించి సాధ్యమైనంత తొందరలో ఎక్కువ నీటి పారుదల సౌకర్యాలనుకల్గించేప్రయోగచర్యల్ని సూచించవలసిందిగా ఆయన ఇంజనీర్లు పరిపాలకులకు ఉద్బోధించారు.

ఎలక్ట్రిసిటీ డిమాండు

ఇటీవలగా ఎలక్ట్రిసిటీకి డిమాండు చాలపెరుగుతున్నదని కేంద్రమంత్రి అన్నారు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తి తెప్పుకోదగ్గంత ఎక్కువఉత్పత్తి అయినా, ద్వితీయ ప్రణాళికలో అంతకుమించిన విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి సంకల్పించినా అడిగినవారందరికీవిద్యుచ్ఛక్తిని సరఫరా చేయలేక పోతున్నామని ఆయనన్నారు ఇది చాల ఆరోగ్యకరమైన విషయం- మనఆర్థికవ్యవస్థ సుస్థిరంగా ఉందనడానికది నిదర్శనం. విద్యుచ్ఛక్తి అభివృద్ధికి లోడ్‌ను తగు విధంగా సర్వేచేయడం చాలఅవసరం. ఈ అంశంపట్లయింతకుముందుఎక్కువ శ్రద్ధవహించబడలేదు ఈగోష్ఠి దీనిని పరిశీలించాలని కోరుతున్నాను-

వరదల పరిస్థితి

దేశంలోని వివిధప్రాంతాలలో నుండి విద్యుచ్ఛక్తి, నీటిపారుదల పథకాలకు వివిధ రకాలుగా సంభవించిన నష్టాలను గురించి ఆయనన్నారు. ఈ ఏడు వరదలు వచ్చినట్లు వార్తలొచ్చాయి. అస్సాం, జమ్ము కాశ్మీర్‌లలోని పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. అక్కడి నదులుబాగా పొంగాయి. అస్సాంలోనే 9 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులైనారు. కాశ్మీర్‌లో కొన్నిచోట్ల జీలంనది ముంచెన్నడూ లేనంతగా పొంగింది. కొందరు చనిపోయారు. రవాణాలు నిలిచిపోయినవి. పంజాబ్, మధ్యప్రదేశ్ మైసూరు రాష్ట్రాలలోకూడ వరదలు ఉన్నట్లు వార్తలుచేటనవి.

వరదల నిరోధం

1954లో సంభవించిన విపరీతమైన వరదల అనంతరం విస్తృతమైన జాతీయ వరద నిరోధక కార్యక్రమం రూపొందించబడిందని శ్రీ ఇబ్రాహిం అన్నారు. ఈకార్యక్రమంక్రింద సుమారు 48 వేల చదరపుమైళ్ళ భూమిని విమానంద్వారా సర్వేచేయడం జరిగిందని ఆయనన్నారు. వివిధ నదీగర్భాలవద్ద వేలాది మైళ్ళ కట్టల నిర్మాణం కొనసాగినదనిఆయనన్నారు వరదనీటి మళ్ళింపుకు అనేకపథకాలు తయారుచేయబడినవి, అయితే యీ సంవత్సరం వరదలపరిస్థితిని పరిశీలిస్తే వరదనిరోధక కార్యక్రమాల్ని విస్తృతం చేయవలసిన అవశ్యకత తేలుతుంది ఇప్పటికే చాలపని జరిగినా యింకా జరగవలసింది చాలఉంది వరదప్రమాదం ఉన్న ప్రాంతాలలో నివసించే ప్రజలకు తగినంత రక్షణను కల్పించగలమనే ఆశిస్తున్నాం.

ఈగోష్ఠిలో పాల్గొంటున్న ప్రముఖ ఇంజనీర్లు, పరిపాలనానిపుణులు విద్యుచ్ఛక్తి, నీటిపారుదల ప్రాజక్టుల అమలులో ఎదురయ్యే సమస్యల్ని బాగా అవగాహన చేసుకోవడానికి వారి విజ్ఞానం అనుభవాల ప్రయోజనాలను మనకు యివ్వగలరనే ఆశిస్తున్నామని ఆయనన్నారు-

స్వాతంత్ర్యానంతరం అభివృద్ధి గవర్నర్ శ్రీ సచార్ ప్రసంగ

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ యీగోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినతరువాత కాలవిషయమై చాల అభివృద్ధి జరిగిందని అన్నారు. భాక్రానంగల్, దామోదర్‌లోయ, హీరాకుడ్, తుంగభద్ర- యిప్పుడు నాగార్జున సాగర్ దేశంలో యిటీవలి ప్రాజెక్టులు ఇవన్నీ ప్రపంచంలో చాల కీర్తిని సాధించినవి. అయితే యింకా జరగవలసిన అభివృద్ధి చాలఉంది. 120 లక్షల ఎకరాల భూమికి ఇంకా నీరు లభించాలి. ఇంకా 4 కోట్లకిలో వాట్ల విద్యుచ్ఛక్తిని సాధించాలి

ఇప్పుడు రూపొందిస్తున్న పనులు సమష్టి కృషిద్వారానే విజయవంతం కాగలవు. మన దేశంలో నదులు రాష్ట్రాల సరిహద్దుల్నిమీరి ప్రవహిస్తున్నవి- వాటిని పూర్తిగా వినియోగించుకోవాలి

పెద్ద బహుళార్థక ప్రాజెక్టుదర్యాప్తు పూర్తికావడానికే సుమారు 2 నుండి 5 సంవత్సరాలవరకూ పడుతుందని ఆయనన్నారు- దానికి చాల విదేశీద్రవ్యం అవసరం చాలచోట్ల చిన్న ప్రాజక్టుల్ని ఎక్కువగా నెలకొల్పి అవే ప్రయోజనాల్ని పొందలేమా? అని ఆయన ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 58,527 రెవ్యులున్నవని, అందులో చాల వరకూ యిటీవలగా ఎండిపోతున్నవని గవర్నర్ అన్నారు- నీటిపారుదల పనులకు చాల పెద్దమొత్తాలు కావలసి ఉన్నందున ఉన్నవాటిని సక్రమంగా నిర్వహించడానికి ప్రత్యేకచర్యలు గయికొనడం అవసరమని ఆయనన్నారు.

దేశంలోని అన్ని ప్రాంతాలకూ కొత్తగా నీటిపారుదల సౌకర్యాలను కలిగించడానికి ప్రయత్నాలు జరగవలసి ఉండగా ప్రస్తుతం లభిస్తున్న వరభరాల్ని పద్ధతిగా వినియోగం చేయడం కూడ అత్యవసరమని ఆయనన్నారు. నీటిని, విద్యుచ్ఛక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవడానికి పీలుగా ఆహారం, వ్యవసాయం కమ్యూనిటీ అభివృద్ధి, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖల సమన్వయకృషిజరగాలన్నారు

వంటలకు వివిధ రకాలుగా సంభవించిన నష్టాలను గురించి ఆయనన్నారు. ఈ ఏడు వరదలు తెచ్చిన నష్టం విపరీతంగా ఉంది. ఉభయదేశాల ప్రతినిధులూ సమావేశమై శాశ్వతమయిన యీ వరదల భీభత్సంనుండి విముక్తిని పొందటానికి ఒకమార్గాన్ని అన్వేషించాలి.

నేడిక్కడ ప్రారంభమైన ఆరవ నీటి పారుదల, విద్యుచ్ఛక్తి గోష్ఠి ఎండిపోయిన నదుల్ని పునరుద్ధరించడం, హైడల్ పవర్, ఇరిగేషన్, నేవిగేషన్, వరద కంట్రోలు పథకాలకు బహుళార్థక ప్రాజక్టులలో ఖర్చులు, రిజర్వాయిర్ పరిమాణాల్ని కేటాయించడం, వంటశాల్వాల నిర్మాణం, దేశంలోని వివిధ ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాల వినియోగం, పవర్‌లోడ్ అభివృద్ధులకు సంబంధించిన అంశాల్ని పరిశీలిస్తుంది.

నేడు గాకయింకా మూడు రోజులపాటుయీగోష్ఠికొనసాగుతుంది

భారతప్రభుత్వకాశ్మీర్ విధాన-అవగాహన

పశ్చిమ ఐరోపా, అరబ్ రాజ్యాల్లో కానవచ్చిందని కాశ్మీర్ స్పీకర్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 13

కాశ్మీర్ సమస్యపై భారత ప్రభుత్వ వాదనలోని సామంజస్యాన్ని పశ్చిమ ఐరోపాదేశాలూ అరబ్ రాజ్యాల్లో ఎక్కువ దేశాలూ అవగాహన చేసుకోగలుగుతున్నాయని జమ్ము-కాశ్మీర్ శాసనసభా స్పీకర్ మీర్ అసదుల్లా నేడిక్కడ ప్రకటించాడు.

మీర్ అసదుల్లా ఐరోపా పశ్చిమాసియా రాజ్యాల్లో పది వారాలు పర్యటించి తిరిగి కాశ్మీర్‌కువెళ్తూ ఇక్కడ ఆగాడు

పాకిస్థాన్‌లో గత అనేక సంవత్సరాలుగా ప్రజాస్వామ్య విధానంనిరాకరింపబడుతుండడం, దానివల్ల పాకిస్థాన్ ప్రజలు అనుభవిస్తున్న కష్టనష్టాలూ గమనించిన ఐరోపా రాజ్యాలూ కాశ్మీర్ ప్రజలు భారతదేశంతో లీనీకరణ కోరడంలోగల సమంజసహేతువును గుర్తించగలుగుతున్నారని మీర్ అసదుల్లా తెలిపారు.

భారతదేశంతో నిరాటంకమైన సఖ్యతను లీనీకరణను కాశ్మీర్ సాధించగలిగి ఉండకపోతే కాశ్మీర్‌కు స్వయంగా సోషలిస్టు రాజ్యాంగం ఏర్పరచుకొనే అవకాశం ఉండేదిలేదని ప్రతివారూ యిప్పుడు తెలుసుకుంటున్నారు. ఇండియాతోడి యీ సఖ్యతవల్ల ముస్లిం కాశ్మీర్ ప్రజలకు మరన్ని లాభాలు చేకూరగలవు అని అసదుల్లా అన్నాడు. కాశ్మీర్ ప్రజలు మాత్రం యిప్పటిలాగానే ఇకముందు కూడా యావద్భారతజాతికి ప్రపంచంలోని ప్రజాస్వామ్య భావాలకు పూర్తిగా మద్దతునిస్తారు. చిట్టచివరి వ్యక్తివరకు భారతదేశంతో సఖ్యతను పరిరక్షించుకుంటారు అని ఆయన ప్రకటించాడు.

ఈజిప్టులో ఉండగా మీర్ అసదుల్లా కర్నల్ నాసిర్ అతిథిగా ఉన్నాడు అక్కడ భారతదేశమంటే ఎంతో స్నేహభావం ఎక్కడికి పోయినా నెహ్రూ అంటే గౌరవప్రేమలువ్యక్తమౌతూ వచ్చాయనీ అసదుల్లా తెలిపారు.

కాశ్మీర్‌లో ఎన్నడూ లేనంతగా వరద ప్రమాదం సంభవించి రాష్ట్రమంతా నష్టం పాలైనందున యీ పరిస్థితిలో తాను విదేశ పర్యటన కార్యక్రమాన్ని తగ్గించుకొని రావలసివచ్చిందనికూడా ఆయన ప్రస్తావించారు.

'జీవశిఖలకు' స్వాగతమివ్వండి

కమ్యూనిస్టేతర ప్రజలందరికీ నాయకుల విజ్ఞప్తి

తిరువేంద్రం, జులై 18

అంకమలి, పుల్లువిల, కూచువేలి, చెరియతురల నుండి కాల్నడ్కల్లో మృతి చెందిన వారి సంఖ్యను సూచిస్తూ "జీవశిఖల"తో ప్రయాణం సాగిస్తున్న విమోచన యాత్రికులకు స్వాగతమివ్వడానికై రేపు శాసన సభలో స్థానికసంస్థల్లో ఉన్న కమ్యూనిస్టేతర పార్టీలసభ్యులు, కమ్యూనిస్టేతరప్రజలు రావలసిందిగా కోరుతూ కాంగ్రెసు, పి. ఎస్. పి. ముస్లింలీగ్‌ల ప్రతినిధులు నేడొక సంయుక్త ప్రకటన ద్వారా విజ్ఞప్తిచేశారు.

పరహారు జీవశిఖలు రేపు సాయంత్రం 5 గంటలకు మహాత్మాగాంధి కాలేజికి చేరుకుంటాయి. అక్కడి నుండి 13 గురు గణవేషధారులైన బాలికలు ఆ శిఖలను ధరించి ముందు నడుస్తుండగా యాత్రాదళాన్ని కలిసి ఊరేగింపుగా రాజభవన్ చేరుకుంటాయి- అక్కడకాంగ్రెసు, పి ఎస్. పి, ముస్లింలీగ్ నాయకులు విమోచన సమరసమితి నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్‌లు గవర్నరును కలిసి కేరళ తక్షణం ఎన్నికల్ని కోరుతూ మెమోరాండం సమర్పిస్తారు.

ఆపిమ్మట ఊరేగింపు ప్రజవంగడి మైదాన్‌కు చేరుకుంటుంది- బహిరంగ సభలో కమ్యూనిస్టేతరపార్టీల నాయకులంతా ప్రసంగిస్తారు.

కేంద్ర జోక్యం సబబా కాదా?

సుప్రీంకోర్టుకు నివేదించబడాలని కేరళ న్యాయమంత్రి శ్రీ కృష్ణయ్యర్ ప్రతిపాదన

తిరువేంద్రం, జులై 13

పక్షపాతంతోకూడిన ఆయాపార్టీల వారి ప్రకటనలు మినహాయించి నిజమయిన న్యాయవిధానం తెలియకూడా ఉన్నందున రాజ్యాంగంలోని 356 నిబంధన ప్రకారం కేరళ వ్యవహారంలో రాష్ట్రపతి జోక్యంకలిగించుకోవచ్చునా అన్న విషయాన్ని సుప్రీంకోర్టుకు నివేదిస్తే మంచిదని కేరళ న్యాయమంత్రి శ్రీ వి- ఆర్- కృష్ణ అయ్యర్ నిన్న ఒక ప్రకటన ద్వారా సూచించారు.

రాజ్యాంగంలోని 356 నిబంధన ప్రకారం రాష్ట్రపతి చర్యతీసుకోవాలంటే తనఇష్టానికి సరిపోయిన హేతువులను బట్టి అసందర్భ హేతువులను బట్టి కాకుండా తగిన ఋజువులనుబట్టి రాష్ట్రపతి సంతృప్తిపడి చర్యతీసుకోవాల్సి ఉందనీ కాగా రాష్ట్రపతిచర్యకు కొంత న్యాయ విషయకమైన పరిశీలనావకాశం ఉండవచ్చుననీ శ్రీ కృష్ణఅయ్యర్ భావించారు.

రాజ్యాంగంలోని 356 నిబంధన వ్యవహారం అంతా దురభిప్రాయాల చేత అక్రమంగా వినియోగింపబడిందంటూ న్యాయస్థానాల్లో వాదించబడివచ్చునా లేక రాజకీయ సమస్యగా పార్లమెంటుకుమాత్రమే అధికారము కలిగిఉన్న అంశంగా ఉండాలా అని ప్రశ్నించి శ్రీ కృష్ణ అయ్యర్ ఇది కూడా ఒక విచిత్ర సమస్య యే అన్నారు.

కేంద్ర మంత్రివర్గం సలహా మీదనే రాష్ట్రపతి వ్యవహరించేట్లయితే రాష్ట్ర గవర్నర్ కూడా రాష్ట్ర ప్రభుత్వ సలహాపై వ్యవహరించడం సబబుకాగలదుగదా అని శ్రీ కృష్ణయ్యర్ మరో ప్రశ్న లేవదీశారు.

కేరళకూ పంజాబ్- పెప్సులకు భౌగోళికంగా సంబంధంలేనట్లే ప్రస్తుత రాజకీయ సమస్యల్లో కూడా పోలిక లేదని ఆయన ప్రస్తావించారు. కేరళలో మంత్రివర్గసభ్యునికి శాసన సభలో మెజార్టీఉంది. పైగా మంత్రివర్గంరాజీనామాని వ్యతిరేకించ లేదు. అదీకాక రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాన్ని నిర్వహించజాలని పరిస్థితులేమీ ఏర్పడలేదు. ఈ కారణాలు ఇలా ఉండగా పంజాబ్-పెప్సు వ్యవహారాలకు కేరళ వ్యవహారానికి సామ్య మేమిటి అని ఆయన కె- పి- సి

ఈ రోజు కార్యక్రమాలు

హైదరాబాద్

405-4 మీ (740 కిలోసై)

బుధవారం, జూలై 15

ఉ॥6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 యస్-యస్-శ్రీనివాసన్: వేణువు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [విజయవాడనుండి రిలే], 1-00 మహిళా సమాజము, 1-30 అబిద్ హుస్సేన్ ముస్లీ: ఘజల్, 1-50 తె-వా, 2 00 శాస్త్రీయ సంగీత, 2-10 ఉ-వా, 2 20 ఉన్నత పాఠశాలలకు [ఉర్దూ] 2.50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కథానికల [ఉర్దూ], 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్- హిందీ కార్యక్రమం 7-30 రేడియో వార్తావాహిని, 7-40 విరామ సంగీతం [రి], 7-45 ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక సంస్థలు ప్రసంగం, 7 55 వార్తాచిత్రాల సమీక్ష, 8-00 పరువు కోసం నాటిక (మద్రాసునుండి రిలే), 8-30 జాతీయ కార్యక్రమం, 8-50 సుగమ్‌సంగీత్ [రి], 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 వి-వి-పాటన్ కర్: గాత్రం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -సి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వేణువు: నిలయ విద్వాంసుడు 2-20 మాతృ సంగీతం [రి] 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాదు ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలితసంగీతం (విజయవాడ నుండి రిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 భక్తిరంజని [హైదరాబాద్ నుండి రిలే] 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజము [హైదరాబాద్ నుండి రిలే], 1-30 మీరానుండి పాటలు: ఎం-ఎస్-సుబ్బులక్ష్మి [రి], 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 క్రోతలుగోరినపాటలు [రి], 3-45 ఉన్నతపాఠశాలలకు [హైదరాబాదునుండి రిలే], 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

'భారతదర్శన్'కు పంజాబ్ యువతుల ప్రయాణం

ఢిల్లీలో సహకారమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 12

అమృత్‌సర్ జిల్లాలోని (పంజాబ్) నౌషేరాపన్ను గ్రామానికు చెందిన 51 మంది గ్రామీణ యువతులు ఢిల్లీలో సమాజ వికాస, సహకారమంత్రి శ్రీ ఎస్. కె. దేశ్‌ముఖ్‌ను కలుసుకున్నారు. వీరు దేశంలో వివిధ బ్లాకుల్లోనూ, సగరాల్లోను అమలు జరుగుతున్న అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించే నిమిత్తం "భారత్‌దర్శన్" పర్యటనకు బయలుదేరారు.

సమాజ వికాస మంత్రిత్వశాఖ యేటా యేర్పాటుచేసే యీ 'భారత దర్శన్' పర్యటనలో వివిధ రాష్ట్రాల నుండి సగటున 30,000 మంది వరకు రైతులు పాల్గొంటున్నారు- ఈ జట్టులన్నింటిలోనూ స్త్రీలు కూడా కొంతమంది ఉంటున్నారు. కాని పూర్తి గ్రామీణ యువతులతో యేర్పాటైన జట్టు ఇదే.

సమాజ వికాస కార్యక్రమాల ప్రారంభదశలో స్త్రీ సంక్షేమాన్నిగూర్చి అంతగా శ్రద్ధ తీసుకోనిమాట నిజమే అయినప్పటికీ, రాను రాను యీ లోపాన్ని గుర్తించి తగువిధంగా నవరించడం జరిగిందని శ్రీ ఎస్. కె. డే వారితో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు-

స్త్రీలు దేశం జనాభాలో చెరిసగం ఉండడమే కాకుండా కుటుంబ జీవితంలోనూ, సంఘజీవనంలోనూకూడా అతి ముఖ్యపాత్రను వహిస్తున్నారని అందుచేత స్త్రీ సంక్షేమ పథకాలేవీ కూడా స్త్రీలు యథేచ్ఛితంగా పాల్గొనదానికి అవకాశంకల్పించనిదే, సత్ఫలితాలనివ్వజాలవని కూడా శ్రీ డే అన్నారు-

బ్లాకుల నిధులలో స్త్రీ సంక్షేమకల్పనకు కేటాయించినమొత్తాలనుగురించి ప్రస్తావించి శ్రీ డే సుశిక్షితులైన కార్యకర్తినులు చాలినంతమంది లేకపోవడంవల్లనే స్త్రీ, శిశు కార్యక్రమాలకు సంబంధించిన కార్యకలాపాలు వెనుకబడిపోతున్నాయన్నారు.

గ్రామీణ స్త్రీలు తామే మహిళా మండలులు, భజనమండలులు, చేతిపనుల సంఘాలు మొదలైన సంఘాలుగా ఏర్పడి స్వీయసంక్షేమానికి కృషి చేయవచ్చునని కూడా శ్రీ డే అన్నారు.

సమాజ వికాస కార్యక్రమాలలో, ఉత్సాహవంతులైన వారిని గ్రామ లక్ష్యాలుగానూ, గ్రామ కరీలుగానూ నియమించి బ్లాకులలోని స్త్రీ, శిశు సంక్షేమ కార్యకలాపాల్లో స్థానికులకు తోడ్పడడానికి అవకాశమివ్వబడినదని కూడా శ్రీ డే అన్నారు.

గ్రామీణ స్త్రీలకు అంబర్‌చర్కా ఫుల్కారీలాంటి గ్రామీణ వృత్తులలో

వెనుకబడిన తరగతుల వారికి స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, జూలై 13

భారతదేశంలో గుర్తించబడిన పోస్టు మెట్రిక్యులేషను విద్యా సంస్థలలో విద్యాభ్యాసం నిమిత్తం షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల, యితర వెనుకబడిన తరగతుల వారికి యిప్పటినుంచి రాష్ట్ర ప్రభుత్వాలూ, లేదా కేంద్ర పాలిత ప్రాంతాలే స్కాలర్ షిప్పులిస్తాయి. ఇంతవరకూ, భారత ప్రభుత్వమే యీ స్కాలర్ షిప్పులిచ్చేది. అభ్యర్థులు నిర్ణీత ఫారాలలో తమ దరఖాస్తులను తమ రాష్ట్ర ప్రభుత్వాలకూ, లేదా కేంద్రపాలిత ప్రాంతాలకూ పంపుకోవాలి

సిక్కింరక్షణ ప్రాంతపు అభ్యర్థులు, తాము ఎక్కడ విద్యాభ్యాసం చేయగోరుతున్నారో ఆ రాష్ట్రాల లేదా కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు దరఖాస్తులు పెట్టుకోవాలి.

1959-60 లో విదేశ ప్రయాణపు గ్రాంటుల కోసం షెడ్యూల్డు జాతులూ, షెడ్యూల్డుతెగలూ యితర వెనుకబడ్డ తరగతులవారు భారత ప్రభుత్వానికి పెట్టుకోవాల్సిన దరఖాస్తులు పుచ్చుకునే కాలాన్ని యింకో 15 రోజులు పొడిగించాలని నిశ్చయించారు. అంటే యీ దరఖాస్తుల్ని, 1959 జూలై 20 వ తేదీలోగా, కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకు పంపుకోవచ్చు.

రాఫిల్ టికెట్ల అమ్మకం

జులై 27 వరకూ గడువు పొడిగింపు

హైదరాబాద్, జులై 13

హైదరాబాదు పాలిటెక్నిక్ రాఫిల్ కమిటీ నిన్న శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై రాఫిల్ టికెట్ల అమ్మకపు ముగింపు తేదీని జులై 27 కు పొడిగించింది

మునుపు ప్రకటించినట్లుగా డ్రా తేదీ మాత్రం ఆగస్టు 15 గానే నిర్ధారించబడింది. డ్రా నిజాం కాలేజి పెవిలియన్‌లో జరిగే బహిరంగ సమావేశములో జరుగుతుంది.

చేతిపనులలో తగు శిక్షణ గతపనిన అవశ్యకాన్ని గురించి ఆయన నొక్కివక్కాణించారు.

ఆ తరువాత జరిగిన చర్చలో శ్రీ డే ప్రసంగిస్తూ గ్రామప్రజలు ఎరువుగా ఎంతో విలువైన పశువులపేడను పిడకలుగా చేసి తగులబెట్టి పాడు చేస్తున్నారనీ, యిందుకు బదులు గ్రామ పరిసరాలలో త్వరగా ఎదిగే చెట్లనునాటి వాటిని కొట్టించి పంట చెరుకుగా వాడుకోవడం మంచిదనీ, ఇందువల్ల మంచి యెరువు మిగులుతుందనీ కూడా అన్నారు.

తర్వాత గ్రామసీమల్లో చాలమంది బాలికలు పాఠశాలలకు సరిగా వెళ్ళడంలేదన్న ప్రస్తావనరాగా, తల్లిదండ్రులలో తగినంత ఉత్సాహం లేకపోవడమూ చాలినంతమంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినులూ లేకపోవడమూనని వచ్చిన వారిలో కొందరు సూచించారు. ఆ మాట నిజమేనని ఒప్పుకుంటూ ఇందుకు అవశ్యానుసరణీయ మార్గం బాలికలను ఇంకా బాగా చదివించడమేనని అందువల్ల ఉపాధ్యాయినుల కొరతకూడా త్వరలోనే తీరిపోగలదని శ్రీ డే అన్నారు.

వీరు ఆగ్రాకు వెళ్లుతారు. అక్కడి నుండి వారు దారిలో కురుక్షేత్రమూ, నిలోఖేరి, ఛండిగర్, బాక్రానంగల్‌లను సందర్శించి ఇళ్ళకు చేరుకుంటారు.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో వార్తావాహిని [హైదరాబాద్ నుండి రిలే] 7-40 విరామసంగీతము [రి], 7-45 లలిత సంగీతం: మల్లాది అన్నపూర్ణ, 8-00 పరువు కోసం నాటిక [మద్రాసునుండిరిలే], 8-30 జాతీయ కార్యక్రమం ప్రసంగము, 8-50 తబ్లా: పళ్ళి వాజ్ [రి], 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతము: మల్లాది అన్నపూర్ణ, 9 30 కథా కాలక్షేపము. వై- శాతారావు భాగవతార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పండ్లు, కాయగూరల ఎగుమతులవల్ల 48 లక్షలు ఆదాయం

న్యూఢిల్లీ, జూలై 13

1958 లో రు. 48 లక్షలు విలువ జేసే 2,528 టన్నుల పండ్లు, కాయగూరలను భారతదేశం విదేశాలకు యెగుమతిచేసింది 1957 లో వాటి ఎగుమతి రు. 31.13 లక్షల విలువచేసే 1, 69 టన్నులు మాత్రమే. పండ్లు మాత్రం రు 31 లక్షల విలువగల 127 టన్నులవరకు డబ్బాల్లో భద్రపరచిన వాటివి యెగుమతిచేశారు.

ప్రస్తుతం, భారత ప్రభుత్వం వ్యవసాయ శాఖ క్రయవిక్రయ సలహాదారు లైసెన్సులేనిదే పండ్ల వస్తువుల పరిశ్రమ సాగించడానికి వీలు లేదు. 1955 ఫల ఉత్పత్తుల చట్టం ప్రకారం నాణ్యమైన సరుకులను మాత్రమే ఉత్పత్తి చేయగలనని ఫల పరిశ్రామికులు హామీ ఇవ్వవలసి ఉన్నది. ఈ చట్టం రక్షణ పండ్లరసాలూ, ఊరగాయలూ మచ్చట్లూ, ఇంకా సీసాల్లోనూ, పాత్రల్లోనూ భద్రపరచిన పండ్లూ, కూరగాయలు మొదలైన వాటి సందర్భంలో పాటించవలసిన పరిమాణాలను నిర్ణయించింది.

చిన్న తరహా కాయధాన్యాల పంట

1958-59 వ సంవత్సరంలో చోడి, సజ్జవంటి చిన్న తరహా కాయధాన్యాల పంట అంతకుముందు సంవత్సరం మొత్తం పంటకంటె నూటికి 22.8 వంతులు ఎక్కువ. ఎకరా పంటనుబట్టి చూస్తే యిది నూటికి 19 వంతులు ఎక్కువ.

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ తాలూకు ఆర్థిక, గణాంక వ్యవహారాల డైరెక్టరు కార్యాలయం క్రిందచేసిన సమాచారాన్నిబట్టి చిన్న తరహా కాయధాన్యాలు వర్తమాన సంవత్సరంలో 2,048,000 టన్నులు ఉత్పత్తి అయాయి. 1957-58 లో వాటి ఉత్పత్తి మొత్తం 1,671,000 టన్నులు. ఈ సంవత్సరం 12,156,000 ఎకరాలలో ఆ పైరులు వేయగా గత సంవత్సరంలో 11,848,000 ఎకరాలలో వేయడం జరిగింది. ఈ పైరుల ఉత్పత్తి పెంపుదల ఈ పంటలు అన్ని ప్రధాన రాష్ట్రాలలోనూ, ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో సంభవించింది మధ్యప్రదేశ్‌లో కింద పేడు 195,000 టన్నులు ఉత్పత్తి కాగా ఈ పేడు 409,000 టన్నులు ఉత్పత్తి అయినాయి.

కందుల ఉత్పత్తి పెరుగుదల

1958-59 వ సంవత్సరంలో 16,62,000 టన్నులకందులు ఉత్పత్తి అయ్యాయని అంచనా వేశారు. 1957-58 లో కన్నా, సమీక్షా కాలంలో ఉత్పత్తి నూటికి 17.7 వంతులు, అంటే 2,50,000 టన్నులు ఎక్కువ అని భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ తాలూకు ఆర్థిక, గణాంక సమాచార కార్యాలయం ప్రకటించింది. మధ్యప్రదేశ్, బీహారు, బొంబాయి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలోనే పంట పెచ్చుగా యీ పెరుగుదల కాన వచ్చింది.

1958-59 లో కందులపంట ఎకరా ఒకటికి 632 పౌనులు, కాగా ఇది నిరుటికంటే నూటికి 14 వంతులు ఎక్కువ.

స్వతంత్ర పార్టీ విజయావకాశం

శ్రీ మున్షీ వివరణ

ఎర్నాకులం, జులై 13

ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ కె-ఎం- మున్షీ కొత్తగా స్థాపించబడిన స్వతంత్ర పార్టీకి స్వాగతం చెప్పారు. ఆ పార్టీ ఏదో ఘనత సాధిస్తుందని కాదుగాని కనీసం కాంగ్రెసు, కమ్యూనిస్టుల మధ్య కేంద్రీకరణలకు స్వస్తి చెప్పడానికైనా కొంత తోడ్పడగలదని శ్రీ మున్షీ భావించారు. కాంగ్రెసైనా గాంధేయ పద్ధతులపై నడక సాగించి ప్రజాభిప్రాయాన్ని కూడ గట్టుకోవాలి లేదా మరోపార్టీ అయినా స్థాపించ బడాలి అని ఆయన భావించారు.

రాజ్యాంగాన్నిగాన్ని, గాంధీయ సిద్ధాంతాన్ని కాని కాదనే పార్టీలకు భారత దేశంలో స్థానంలేదు. ఈ ప్రతిపదికమీద స్వతంత్రపార్టీ విజయం పొందవచ్చు అని శ్రీ మున్షీ భావించారు.

ఆరోగ్య సిబ్బందికి శిక్షణకు గ్రాంటు

న్యూఢిల్లీ, జులై 13

1958-59 వ సంవత్సరంలో సమాజ వికాస కార్యక్రమం క్రింద సహాయ నర్సు- మంత్రసానుల శిక్షణ కోసం, వార్ధాలోని మాతృసేవా సంఘ ప్రసూతిశాలకు కేంద్ర ప్రభుత్వం మూడవ విడుదలగా రు- 23.600 లు విరాళ మిచ్చారు.

ఆకాశవాణి సంగీత పోటీ

మద్రాసు, జులై 13

యువ కళాకారులనుప్రోత్సహించే నిమిత్తం ఆకాశవాణివారు ఒక అఖిల భారత సంగీత పోటీని ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోటీ రెండు దశలలో వుంటుంది 1. ఆకాశవాణి ప్రతి కేంద్రంలోనూ ప్రాథమికపోటీ జరుగుతుంది 2. ఢిల్లీ కేంద్రంలో హిందూస్థానీ సంగీతానికి, మద్రాసు కేంద్రంలో కర్ణాటక సంగీతానికి తుదిపోటీలు జరుగుతాయి.

1959 సెప్టెంబరు 7వ తేదీనాటికి 16 సంవత్సరాలు, 20 సంవత్సరాల మధ్య వయస్సు గలిగివుండి, ఆకాశవాణి ప కేంద్రంనుంచి కాంట్రాక్టు కార్యక్రమంలోతప్ప, యింకకు ముందెన్నడూ ప్రసారాలలోనూ పాల్గొని వుండనివారై వుండాలి ఈ క్రింది వాటిలో పోటీ జరుగుతుంది: 1 గాత్ర సంగీతం (శాస్త్రీయ సంగీతం లలిత సంగీతం) 2 వాద్య సంగీతం(శాస్త్రీయ సంగీతం).

ప్రాథమిక పోటీలు 1959 సెప్టెంబరు 7వ తేదీనుంచి జరుగుతాయి ప్రాథమిక పోటీలో నెగ్గినవారు తుది పోటీలలో పాల్గొనడానికి అర్హులు. తుది పోటీల తేదీలు తర్వాత ప్రకటిస్తారు. తుదిపోటీలో ఉత్తమ శ్రేణిలో గెలుపొందిన వారికి సముచితమైన బహుమానాలు యిస్తారు.

పోటీ చేయదల్చినవారు దరఖాస్తు ఫారాలకు తమ నివాసంలోగల ఆకాశవాణి కేంద్రం డైరెక్టరుకుగాని, అసిస్టెంటు డైరెక్టరుకుగాని వ్రాయాలి. దరఖాస్తుల చేరవలసిన ఆఖరు తేదీ 1959 ఆగస్టు 12.

పరిశ్రమల్లో కార్మిక భాగస్వామ్యం

ఆవశ్యకమని శ్రీ గుల్జారీలాల్ నందా

బొంబాయి, జులై 13

పారిశ్రామిక సంస్థల్లో సాధ్యమైనంతవరకు కార్మిక భాగస్వామ్యం అమలు జరగాలని కేంద్ర కార్మికమంత్రి శ్రీగుల్జారీలాల్ నందాన్నిన్న అన్నారు- ఇందుకోసం బలవంత పరచడంగాని శాసనం చేయడంగాని తన కిష్టంలేనట్లా యన చెప్పారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడుగా జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభకు శ్రీ నందా వెళ్ళి వచ్చారు- శాంతాక్రజ్ విమానాశ్రయంలో నిన్న ఆయన కొంతసేపు ఆగి నప్పుడు విలేకరులు వెళ్ళి కలువగా పరిశ్రమల నిర్వాహకులు స్వయంగా కార్మిక భాగస్వామ్యపు అవసరాన్ని గ్రహించాలనీ దీనివల్ల ముప్పుందు కార్మికులకు, యజమానులకు, దేశానికికూడా లాభించగలదనీ అన్నారు- నిన్నసాయంత్రమేఆయనఢిల్లీవెళ్ళారు.

జెనీవాలో ప్రపంచ కార్మికసంస్థ సమావేశానికి హాజరైన తరువాత శ్రీ నందా యుగోస్లావియా, డెన్మార్క్, పశ్చిమ జర్మనీల్లో పరిశ్రమల నిర్వహణ వ్యవహారాల్ని పరిశీలించి వచ్చారు.

కేరళలో కేంద్ర జోక్యం అవసరం

జనసంఘ అధ్యక్షుని అభ్యర్థన

న్యూఢిల్లీ, జులై 13

భారతీయ జనసంఘ అధ్యక్షుడు ఆచార్య దేవి ప్రసాద్‌ఘోష్ కేరళ వ్యవహారంలో కేంద్ర జోక్యాన్ని అభ్యర్థించాయి.

గాంధీ మైదానంలో జనసంఘ ఆధ్వర్యాన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజాందోళను అంతగా ఉన్నప్పటికీ తాము రాజీనామా ఇవ్వాలన్న విజ్ఞత కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వానికి లేనప్పుడు కేంద్రం జోక్యం తీసుకొని కేరళ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాల్సిందేనని శ్రీఘోష్ అన్నారు. కేరళలో సాగుతున్న విముక్తి పోరాటానికి జనసంఘ పూర్తిసహాయం ఉండగలదని ఆయన హామీ ఇచ్చారు

ప్రపంచ బ్యాంకుచే మరో రెండు ఋణాలు

ఇండియాకు 60 మిలియన్ డాలర్ల మేరకు

వాషింగ్టన్, జులై 12

60 మిలియన్ డాలర్ల మేరకు భారతదేశానికి ప్రపంచ బ్యాంకు ఈ నెల 15 వ తేదిన రెండు ఋణాల ప్రకటించనున్నది. ఇందులో 50 మిలియన్‌ల డాలర్ల మేరకు భారతీయ రైల్వేల అభివృద్ధికి మిగతా 10 మిలియన్ డాలర్లు భారత పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి కార్పొరేషన్‌కు ఇవ్వబడగలదు. ఈ మొత్తాన్ని కల్పుకొన్నా ఈ ఆర్థిక సంవత్సరపు తొలి అర్ధభాగంలో భారతదేశానికి ప్రపంచ బ్యాంకు 85 మిలియన్ డాలర్ల ఋణాన్ని ఇస్తున్నట్టు. ఇంతకు క్రితం విద్యుచ్ఛక్తి పథకాలకు గాను 25 మిలియన్ డాలర్ల అప్పును ఈ బ్యాంకు ఇచ్చినది.

పంచవర్ష ప్రణాళికల అభ్యుదయం

చిన్న బస్తీలలోనూ, గ్రామాలలోనూ ప్రదర్శించడానికి

సంచార శకటాల ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూలై 13

చిన్నచిన్న బస్తీలలోనూ, గ్రామాలలోనూ నివసించే ప్రజలకు ప్రణాళికాలక్ష్యాలను వాటి ద్వారా ఇంతవరకు సాధించిన అభివృద్ధిని సంచార ప్రదర్శనలద్వారా తెలియజెప్పే విస్తృత కార్యక్రమాన్ని వచ్చే స్వాతంత్ర్య దినోత్సవానంతరం ప్రారంభిస్తారు.

పంచవర్ష ప్రణాళికల క్రింద అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాల ఫొటోలనూ, నమూనాలనూ, ఫొటోగ్రాఫులనూ ఒక రైల్వే కోచిలోనూ, మూడు మోటారు శకటాలలోనూ ప్రదర్శన యోగ్యంగా అమరుస్తారు. వాటిలో సినిమా యంత్రాలనుకూడా అమర్చి, అవి ఆగినచోట, డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శిస్తారు. ఈ మూడు మోటారు శకటాలూ ప్రస్తుతానికి న్యూఢిల్లీ, అలహాబాదు. కోయంబత్తూరు కేంద్రాలనుంచి పని చేస్తాయి వీటిలో ఒకదానిని కొలంబోలో ప్రణాళిక క్రింద ఆస్ట్రేలియాబహూకరించింది.

దేశవ్యాప్తంగా ప్రణాళికా కార్యక్రమాల ప్రచారానికి యీ సంచార ప్రదర్శనలను నిర్వహించడం యిదే తొలిసారి- దేశంలోని యితర గ్రామప్రాంతాలలో ప్రచారంచేసే నిమిత్తం మరికొన్ని ప్రదర్శన శకటాలను కూడా తరువాత యేర్పాటు చేస్తారు

లాస్ ఏంజల్స్‌కు డా॥ రాధాకృష్ణన్‌రాక

లాస్‌ఏంజల్స్ జులై 13

భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గత రాత్రి రెండు దినాల మజాంపై లాస్ ఏంజల్స్ చేరారు

హోనోలూలూ నుండి బయలుదేరుతూ డా॥ రాధాకృష్ణ అక్కడి మతవిషయక పరిస్థితిని అభినందించి నిజంగా అది వేదాంతవేత్తల సమావేశానికి అనుకూలమయిన స్థలమన్నారు. ఇండియా అమెరికాలమధ్యనైన అవగాహనను ప్రోత్సహించడమే లక్ష్యంగాగల వాటుముల్ ఫౌండేషన్ ఏర్పాటుచేసిన రెండు సమావేశాలలో డా॥ రాధాకృష్ణ పాల్గొన్నారు. అంతర్జాతీయ అవగాహనకృషికయి ఆయనకు ఫౌండేషన్ బహుమతి లభించింది.

ఒరిస్సాకు మరో 8 మంది మంత్రులు

నేడే ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, జులై 13

ఒరిస్సాలోని కాంగ్రెసు-గణతంత్ర పరిషత్ మిశ్రమ ప్రభుత్వంలోకి జులై 14వ మరో 8 మంది మంత్రులు గయికొనబడుతారని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

కొత్తగా తీసుకోబడే 8 మంది మంత్రులలో నల్గురు కాంగ్రెసు వారు, నల్గురు గణతంత్ర పరిషత్‌వారు. రేపే యీ విషయమై అధికార ప్రకటన వెలువడగలదు.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

నిద్దంబర్ బజార్, ఫోన్ నెం -4890

హైదరాబాదు, జులై 13

బంగారం	117-50
ఆర్నోక్ చీరలు	118-0
పవరను	79-0
వెండి 100 తు.	194-0
చిల్లర తులకి	1-56

అత్యుత్తమ ఎన్నికలకు

* బనారస్
* కటాన్
* టిస్యూ
* నెలాన్
* జార్జెట్

చీరెలు

దయచేయండి:

ఫ్యాషన్స్

పంజాగుట్ట రోడ్, సికింద్రాబాద్.
ఫోన్: 6258.
(A. A)

మంత్రివర్గంలో అభిప్రాయభేదాలు లేవు

ఒక వార్తను ఖండిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జులై 13

ఎన్-జి-ఓల జీతాల విషయమై పేకమిటీ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో అభిప్రాయభేదాలేర్పడ్డాయని ప్రజావాణి అను ఒక తెలుగు వారపత్రిక (గుంటూరు) ప్రచురించిన వార్తను నేడు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఖండించారు.

జులై 5 ప్రజావాణిలో ఆ వార్త ప్రచురితమైంది అదంతా అసత్యమే గాక అంతరార్థం ఏదోపెట్టుకొని విడుదలైన వార్తగా శ్రీ రంగారెడ్డి తమ ప్రకటనలో ఖండించారు. నివేదిక నిర్ణయాలన్నీ ఏకగ్రీవమైనవే. తన కూ ముఖ్యమంత్రికి గాని ఇతర మంత్రులకుగాని మధ్య అభిప్రాయభేదాలేమీ లేవని ఆయన తెలిపారు ఎన్-జి-ఓలు కూడా పేకమిటీ నివేదికపై మంత్రివర్గ నిర్ణయంపట్ల హర్షామోదాలే వెల్లడిస్తున్నట్లు తనకు తెలియవచ్చిందని శ్రీ కె. వి రంగారెడ్డి అన్నారు.

నేపాల్ పట్లు భారత్ కలోనియల్ విధానం

కోసీ ప్రాజెక్టును గురించి

మాజీ నేపాల్ ప్రధాని ఆరోపణ

ఖాట్మండు, జులై 13

కోసీ ప్రాజెక్టును భారతదేశం, నేపాల్ కలిసి నిర్మించడానికి పూనుకోడంపై ప్రథమ బహిరంగ విమర్శ కావిస్తూ నేపాల్ మాజీ ప్రధాని డా॥ కె. ఐ. సింగ్ భారతదేశం నేపాల్ పట్ల కలోనియల్ విధానాన్ని అనుసరిస్తున్నదని ఆరోపించారు.

ఆయన నిన్న ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ యీవిమర్శ చేశారు.

17-7-59 సా॥ 3-30

నుండి బ్రహ్మాండ మైన విడుదల.

ఈ సంవత్సరపు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము.

ప్రతిపాట మిమ్ముల ఆనందపరచును.

రవికళా చిత్రా వారి

రాణీ రూపమతి

డా॥ నిరూపరాయ్, భారత్‌భూషణ్ నళిని, అమర్‌నాథ్, బి. ఎమ్. వ్యాస్ ఉల్లాస్.

సంగీతం & దర్శకత్వం: ఎస్. ఎన్. త్రిపాఠి.

ఒకే పర్యాయము:

అశోక్

హైదరాబాద్.

మనోహర్

సికింద్రాబాద్.

షీష్ మహల్

అమీర్‌పేట్.

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

(Trupix)

18 వ సంయుక్తవారము.

"పాపకాలూ! ఆచేత్తోనే ఒక పచ్చనోటివ్వు"

"ఏ కాలాలో ప్రాయమంటారూ" "ఆ కాలాలోనే ప్రాయి"

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారి

ఇల్లరికం

నాగేశ్వరరావు, జమున, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు.

దర్శకత్వం: టి. ప్రకాశరావు: ప్రొడ్యూసర్: ఎ. వి. సుబ్బారావు.

కమల్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు రాజరాజేశ్వరి - వరంగల్.

(Trupix) నవయుగ రిలీజ్.

8 వ సంయుక్తవారం

సవళక్తి ఫిలిమ్స్ వారి

మాయింటి మహాలక్ష్మి

డా॥ జమున, గుమ్మడి, గిరిజ, రమణారెడ్డి, హరినాథ్.

సాగర్ & చిత్రా

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15 మరియు 9-30.

మరియు సూర్యకాంతా - వరంగల్

Nima నవయుగ రిలీజ్.

మీరు వెచ్చించు రూపాయివల్ల

రు. 25,000, రు. 10,000 రు. 5,000.

లేక

మొత్తము రు. 85.000 వేల విలువగల 185 ఇతర బహుమతులలో

యే ఒక్కటైన పొందవచ్చును.

పై బహుమతులలో యే ఒక్కటైన గెలుచుటకు 188 అవకాశములు గలవు.

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ యొక్క-

1 రూపాయి టికెట్‌ను నేడే కొనండి.

టికెట్లు అమ్మువారు మొత్తమునుండి రు. 15,000 బహుమతులు పొందవచ్చును. మరియు అదనముగా మంచి కమీషన్ లభించును

టికెట్లు స్థానిక ఏజంట్లనుండి లేక

ది రాఫిల్ కమిటీ కార్యాలయము

స్టోర్ హౌస్, సెకాబాద్, హైదరాబాద్-4 నుండి పొందవచ్చును.

ఏజంట్లు టికెట్ పుస్తకములను కమిటీ కార్యాలయమునుండి లేక

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు & ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ ముఖ్య ప్రదేశములయందు మరియు సెంట్రల్ బ్యాంకింగ్ కార్పొరేషన్, చిత్తూరునుండి పొందవచ్చును.

ముగింపు తేది 27-7-1959

(SABA)

గ్రామ వార్తలు

వేములవాడకు విద్యుచ్ఛక్తి కొరత

వేములవాడ, జూలై 18

వేములవాడ [దక్షిణకాశి] శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయము కలదు. యేకాక భీమకవి జన్మస్థానము. ఈ దేవాలయ దర్శనమునకై పలుతావుల నుండి వేలాది భక్తులు యెల్లప్పుడు వస్తూంటారు. ఈ గ్రామ జనాభా దాదాపు పదివేలవరకున్నది. ఈ గ్రామములో పురపాలక సంఘ కార్యాలయము. బ్లాక్ డెవలప్‌మెంటు కార్యాలయము కలవు. అయినను గ్రామములో విద్యుచ్ఛక్తి దీపముల సౌకర్యములేక స్థానిక ప్రజలకేకాకయాత్రికులకు కూడా చాలా కష్టము కలుగుతున్నది. విద్యుచ్ఛక్తి పరఫరా దైదాపాపు మూడుసంవత్సరములనుండి ప్రయత్నాలు జరుగుచున్నవి. జిల్లాలోని పల్లె గ్రామాలకు పాక్షిక విద్యుచ్ఛక్తి యేగాక కొన్ని గ్రామాలకు ప్రత్యేక అవరేటర్లుగూడా నిర్ణయించారు. కాని యీ గ్రామానికి యెలాటి విద్యుచ్ఛక్తి పరఫరాచేయక పోవడం విచారకరం. కావున త్వరలో విద్యుచ్ఛక్తి యేర్పాటుచేయగలరని ప్రభుత్వమునకు కరీంనగర్ జిల్లాబోర్డు సభ్యుడు శ్రీ పొలాస నాగభూషణం విజ్ఞప్తి చేస్తున్నారు.

సబ్బు పరిశ్రమ ప్రారంభోత్సవం

లచ్చపేట, జూలై 18

సంగారెడ్డి వాణిజ్యపరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ డేనియల్ సబ్బుతయారీ పారిశ్రామిక సహకార సంఘమునకు గతవారంలో ప్రారంభోత్సవము జరిపించిరి.

అనంతర సమావేశమునకు శ్రీ డేనియల్ గారు అధ్యక్షతవహించిరి. ఆదెవు నారాయణ(సంఘాధ్యక్షులు)పరిశ్రమ స్థాపన జరిపినుండి వేటివరకు జరిగిన పాధక కార్యక్రమముల సమీక్షించిరి. శ్రీ గోపాల్ స్వామి [ఎక్సిక్యూటివ్ ఆఫీసరు] శ్రీ బద్గు నర్సప్ప ఉపన్యసించిరి. శ్రీ కాజారి లచ్చయ్య (సంఘ కార్యదర్శి) కృతజ్ఞతలర్పించిరి.

విద్యార్థి సంఘ ఎన్నికలు

కామారెడ్డి, జూలై 13

కామారెడ్డి ఉన్నత పాఠశాలలో జూలై 7వ తేదీన విద్యార్థి సంఘ ఎన్నికలు జరుపబడెను. అందు దిగువ విద్యార్థులు యెన్నుకొనబడిరి:

కె. జగదీశ్వర్ [అధ్యక్షుడు], కె. గంగారాము [ఉపాధ్యక్షుడు], కె. కొమ్మగౌడు [కార్యదర్శి], బి రాజాగౌడు [ఉపకార్యదర్శి], బి వాగయ్య [కోశాధికారి], కె. కాల్ రెడ్డి [ఆఫీసు కార్యదర్శి].

ఆటల రంగంలో కూడా కెప్టెన్లు, జట్టు నాయకులు, హాకీ, ఫుట్ బాల్, కబడ్డీల కెప్టెన్లు ఎన్నికయ్యారు.

పదవకరగతి ప్రారంభోత్సవం

కొండపాక, జూలై 13

కొండపాక గ్రామములో క్రొత్తగా పదవకరగతి శ్రీ వ్యాంకన్ రామకృష్ణయ్య [మెదక్ జిల్లా విద్యాశాఖాధిపతి] చే ప్రారంభోత్సవము గావించబడినది- తరువాత బహిరంగ సమావేశము జరుపబడినది. సమావేశములో గ్రామ ప్రజలు అతిథులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు దిష్టిఇన్స్పెక్టర్లు పాల్గొనిరి.

తర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి. విద్యార్థులు వివిధభాషలలో మాట్లాడి అన్యనించిరి- మహ్మద్ జమీల్ అహ్మద్ (ప్రధానోపాధ్యాయులు) పాఠశాలనివేదిక సమర్పించారు. సమావేశాధ్యక్షులు నూతన పాఠశాల నిర్మాణావశ్యకతను నొక్కిచెప్పిరి. అందుకయి ప్రియత్నించగలనని వాగ్దానమునుచేసిరి. తర్వాత ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులు శ్రీ డి. వారసిహారెడ్డి ధన్యవాదాలు సమర్పించిరి.

హమాలీ యూనియన్

వరంగల్, జూలై 13

వరంగల్లు పట్టణ హమాలీ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ చెలగందుల వైకుంఠం అధ్యక్షతన జరిగి ఈ క్రింది కార్యవర్గము నూతన సంవత్సరమునకు ఎన్నుకోబడినది:

అధ్యక్షులు: వైకుంఠం, ఉపాధ్యక్షులు: బి. సత్యదేవ్ ప్రధాన కార్యదర్శి: యం. యాదగిరి, సంయుక్త కార్యదర్శి: వి. గోవిందరావుగారు.

తెనాలి మున్సిపాల్టీ ఎన్నికలు

32స్థానాలకు 223 నామినేషన్లు

తెనాలి, జూలై 18

తెనాలిపురపాలక ఎన్నికల సందర్భంగా యీనెల 8,9,10 తారీఖుల్లో నామినేషన్ పత్రములు మున్సిపల్ కమీషనర్ శ్రీ ఎస్. రామమూర్తి వద్ద దాఖలుచేయబడ్డాయి. 28 వార్డులకు 8 స్త్రీ అభ్యర్థినులు హరిజనఅభ్యర్థితోపాటు 32 నభ్యులుగల ఈపురపాలక సంఘమునకు 223 నామినేషన్ పత్రములు వచ్చినవి. శ్రీ ఆలపాటి వెంకటామయ్య ఎం.ఎల్.ఏ. కూడ నామినేషన్ పత్రము వేసిరి. మాజీ చైర్‌మన్ శ్రీ వెంకటావు, ఆవుల గోపాలకృష్ణమూర్తి, పట్టణములోని ప్రముఖులు రామర్ల సుబ్బారావు [మాజీ వైస్ చైర్‌మన్] ఎస్. ఎల్. నారాయణ శెట్టి నాగేశ్వరరావు, రావి తిమ్మయ్య, చంద్రమౌళి. సత్యనారాయణరావు కూడఆయావార్డులలో నామినేషన్ పత్రములు దాఖలు చేసిరి. సుమారు 80 సంవత్సరాలనుండి కౌన్సిలర్ గా వచ్చుచున్న శ్రీఅబ్దుల్ వాహాబ్ ఈసారి వేయలేదు. ఆగస్టు 8వతేదీన ఎన్నికలు జరుగుతాయి.

సహకార వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్,

ఫోన్ 4412.

హైదరాబాద్, జూలై 18

పల్లా ఒక్కంటికి	120 శేరు
కొడ్డుబియ్యం	64-0-0 68-0-0
వెంబర్లు కొ:	65-8-0 66-0-0
పాంబర్లు పా:	75-0-0 76-0-0
కొత్తపాంబర్లు	72-0-0 74-0-0
నూకలు	88-0-0 45-0-0
వరంగల్ పాం: పా:	76-0-0 78-0-0
కందులుపెద్దవి కొ:	68-0-0 65-0-0
కందులుచిన్నవి కొ:	50-0-0 58-0-0
నిమములు	54-0-0 56-0-0
పెసలు కొ:	45-0-0 48-0-0
శెల్లం	65-0-0 72-0-0
పెసళ్ళు కొ:।	58-0-0 66-0-0
తెల్లశొన్నలు	45-0-0 48-0-0
పచ్చశొన్నలు	40-0-0 41-0-0
మిరపకాయలు	280-0-0 265-0-0
పసుపు	75-0-0 89-0-0
వుల్లిగడ్డ కొ:	15-0-0 19-0-0
చింతపండు కొ:	180-0-0 165-0-0
నల్లవులవలు	40-0-0
తెల్లనువ్వులు	100-0-0 110-0-0
పెద్ద కందిపప్పు	85-0-0 90-0-0
చిన్న కందిపప్పు	80-0-0 84-0-0
పెసరపప్పు	58-4-0 57-8-0
పెసరపప్పు	84-0-0 88-0-0
మినుపపప్పు	78-0-0 75-0-0
బంకపిండి	63-0-0 69-0-0
ఆముదాలు	86. -0

12 శేర్ల మణుగు

అల్లం	17-0-0 18-0-0
యెల్లిగడ్డ	8 0-0 10-8-0
పల్కునూనె	8-0-0 10-8-0
అల్లగడ్డలు	6-8-0 7-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

నగర వార్తలు

బోర్ స్టల్ స్కూలు

ఇన్నాళ్లూ బళ్ళారిలో ఉంటున్న బాలుర బోర్ స్టల్ స్కూలును త్వరలో విశాఖపట్నం మార్చాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్కూలులో 53 మంది పిల్లలున్నారు. విశాఖపట్నం సెంట్రల్ జైలువద్దగల మాజీ సైనిక బారకాసుల్లో యీ స్కూలు నెడుతున్నారు. మద్రాసులో కూడా రాష్ట్రానికి చెందిన 202మంది బాలనేరస్తులున్నారు. వారిని హైదరాబాద్‌కో మరో చోటికో మార్చే ఉద్దేశం ఏమీలేదు.

విడుదలైన ఖైదీల సహాయతా సంఘం

విడుదలైన ఖైదీల సహాయతా సంఘం ఆధ్వర్యాన బేగంపేటలోని సంఘ కార్యాలయావరణలో వనమహోత్సవంసహకారమంత్రి మెహదీ నవాజ్ జంగ్ చే జరుపబడింది. ఆయన్ను మామిడి మొక్కనాటారు. మంత్రి ఎప్పుడూ పొరబాటు చేయకుండా ఉండడు, పొరబాటు చేసినప్పుడు దాన్ని గుర్తించి పశ్చాత్తాప పడడం చాల అద్భుత విషయం. విడుదలైన ఖైదీలు తమ పాత జీవితాన్ని మరచి సభ్య ప్రపంచంలో జీవించగలగడానికి తోడ్పడుతున్న సహాయతా సంస్థను అభినందిస్తున్నాను అని మెహదీ నవాజ్ జంగ్ అన్నారు. వనమహోత్సవ ప్రాధాన్యాన్ని కూడా ఆయన వివరించారు. కల్నల్ వాసుదేవ కృతజ్ఞతలు తెలిపారు.

గడ్డిఅన్నారం బహుళార్థ సహకార సంఘం

సహకార మంత్రి మెహదీ నవాజ్ జంగ్ గడ్డిఅన్నారంలో బహుళార్థ సాధక సహకార పట్టణ సంఘానికి ప్రారంభోత్సవం జరిపారు. కావన సభ్యుడు అహ్మదలీఖాన్ అధ్యక్షత వహించారు. ఫజల్ నవాజ్ జంగ్, కార్పొరేటర్ శ్రీ బి. రంగేష్, మండల కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. యోగి, సహకార సంఘాల సబ్ రిజిస్ట్రారు ప్రసంగించారు. తరువాత ఎన్నికల్లో వీరు ఎన్నికైనారు: ఎం. ముత్యయ్యగౌడ్ [అధ్యక్షుడు], ఎల్. సత్యయ్యగౌడ్ [ఉపాధ్యక్షుడు], కె. ఆర్. విజయకుమార్ [కార్యదర్శి], జి. కొండలయ్య [సంయుక్త కార్యదర్శి], ఎల్. గురులింగం [కోశాధికారి]

విక్టోరియా మెమోరియల్ హోం

పరూర్ నగర్ లోని విక్టోరియా మెమోరియల్ హోం అండ్ ఇండస్ట్రియల్ పాఠశాల విక్టోరియా రాణి స్మారకార్థం గత నిజాంచే స్థాపించబడింది. జుడీషియరీ, పోలీసుద్వారా ప్రవేశం ఉంటుంది- దీనికి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె-పి-ఎల్- గ్విన్ అధ్యక్షుడు- రిటైర్డు చీఫ్ జస్టిస్ నవాబ్ సయిద్ జంగ్ బహదర్ ఆర్థిక వ్యవహారాలు నిర్వహిస్తారు- రాయ్ గురుదాస్ గౌరవకార్యదర్శి- మదర్సా ఆలియా రిటైర్డు ప్రిన్సిపాల్ ఎ-ఎం- పాలాస్ ఎం-ఎడ్ [లీడ్స్] యీ నెలలోనే యీ స్కూలు సూపరింటెండెంటుగా, హెడ్మాస్టరుగా భార్జీ తీసుకున్నారు- ఈ యేడాది హెచ్-ఎస్-సి- కూడా ప్రారంభిస్తున్నారు- వృత్తి విద్యా కేంద్రంకూడా 50 సంవత్సరాలుగా అనుబంధంగా నడుస్తున్నది. వాల్గేళ్ళనుండి యీ పాఠశాల చుట్టుపట్ల గ్రామాల వారి పిల్లలకుకూడా విద్యాబోధనకు పనికి వస్తున్నది. ఈ పాఠశాల అభివృద్ధికి పిల్లల తలిదండ్రులు తగురీతి సాయపడాల్సిందిగా లింగోజీ కూడా పంచాయత్ బోర్డు సర్పంచ్ శ్రీఎం-రామేశ్వరరావు ఒక విజ్ఞప్తి చేస్తున్నారు-

శ్రీకృష్ణార్జున భక్తసమాజం

శ్రీకృష్ణార్జున భక్తసమాజము [ఇసామియాబజార్] ఎన్నికలు యీ మధ్య జరిగినవి- ఈ కార్యకర్తలెన్నికైనారు- అధ్యక్షులు: శ్రీ ఓ- పెంటయ్య, ఉపాధ్యక్షులు. శ్రీ బి- లక్ష్మీనరసయ్య, కార్యదర్శి: శ్రీ నరసింగ్ రావు, కోశాధ్యక్షులు; శ్రీభీమరావు-

వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల

అల్వాలలోని కేంద్రీయ వేదాంతవర్ధినీసంస్కృత కళాశాల విద్యార్థుల సమావేశం 11వ తేదీన శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి అధ్యక్షతన విద్యార్థి పరిషత్తు ఎన్నికలు జరుపబడినవి. అందు క్రిందివారు కార్యకర్తలుగా ఎన్నుకోబడిరి.

గౌరవ అధ్యక్షులు: ఎస్. విశ్వనాథశాస్త్రి. అధ్యక్షులు: పి. వెంకటరమణశర్మ: ఉపాధ్యక్షులు: ఎం. కృష్ణమాచారి, కార్యదర్శి: ఎం. రామకృష్ణశాస్త్రి, సహాయ కార్యదర్శి: ఆర్. శ్రీహరి. సభ్యులు. ఎ. రాఘవాచారి: బి. శాంతినాథ్, నాగనాథ్. ఎస్. మాధవకృష్ణశర్మ, ఎం పి వెంకన్న డి. శంకరప్రసాదు.

బేసిక్ ట్రైనింగ్ తదితర ఉపాధ్యాయ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జూలై 13

1959 ఏప్రిల్ మరియు జూన్ నెలలందు జరిగిన సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్, స్కూళ్ళ డిప్యూటీ ఇనస్పెక్టర్లు, ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ ఉపాధ్యాయ సర్టిఫికెట్ పరీక్షల ఫలితాలు ఈదిగువ ఇవ్వబడుచున్నవి.-

సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ పరీక్ష (ఒక సంవత్సరం)

థియరీ ప్రాక్టికల్స్‌లో ప్యాసయిన వారు: 3 5 6 7 8 9 10 11 12
13 14 15 16 17 18 19 20
21 22 23 24 26 28 29 30
31 32 35 36 37 38 39 40
41 42 43 44 45 46 47 48
49 50 51 56 59 60 61 62 63
64 65 67 68 69 70 71 72
73 74 75 76 77 78 79 80
81 82 83 84 86 87 89 90
91 93 94 99 100 1 2 3 4 5
6 7 8 9 10 11 12 13 14 15
17 18 19 20 21 24 25 26
27 28 29 30 31 32 33 34
35 36 37 38 40 41 42 43
44 45 46 47 48 49 51 52
53 54 55 56 57 58 59 60
61 62 63 64 65 66 67 68
69 70 71 72 73 74 75 76
77 78 79 80 82 83 84 85
86 87 88 89 90 91 92 93
94 95 96 97 98 99 200 1 2
3 4 5 6 7 8 9 10 11 12 13
14 15 16 17 18 19 20 21
22 23 24 25 26 27 28 29
30 31 32 33 34 35 36 37
38 39 40 41 42 43 44
45 46 47 48 49 50 51
52 53 54 55 56 57 59 60
61 62 63 64 65 66 67 68
69 70 71 72 73 74 75 76
77 78 79 80 81 82 83 85
86 87 88 89 90 91 92 93
94 95 96 97 98 99 300 1
2 3 4 5 6 7 8 9 10 11 12
13 14 15 16 17 18 19 20
21 22 23 25 26 28 29 30
31 32 33 34 35 36 37 38
39 40 41 42 43 44 45 46
47 48 49 50 51 52 53 54
55 56 57 58 59 60 61 62
63 64 65 66 67 68 70 71
72 73 74 75 78 80 81 83
84 86 88 89 90 91 92 93
94 95 96 97 98 99 400
2 3 4 6.

థియరీలో ప్యాసయినవారు: 1 4
25 33 34 53 54 57 58 66
85 88 95 96 97 98.

ప్రాక్టికల్స్‌లో ప్యాసయినవారు:
2 55 92 139 150 181 258
94 324 27 69 76 77 79 82
85 87 401 5 7

స్కూళ్ళ డిప్యూటీ ఇనస్పెక్టర్ల పరీక్ష:

1 2 3 4 10 13 15 17 19
20 22 23 24 25 32 34 37
38 39 40 41 43 44 46 50

ఎలిమెంటరీ గ్రేడ్ (ఒక సంవత్సరం) పరీక్ష బేసిక్ ట్రయినింగ్

థియరీ ప్రాక్టికల్స్‌లో ప్యాసయిన వారు: 1 2 4 6 8 10 11 12 15
21 22 25 26 30 31 32 33
35 36 40 41 42 45 46 47
48 49 50 51 53 54 56 57
58 59 64 65 66 67 68 69
70 71 72 73 74
75 76 77 80 81
83 84 87 88 89 91 92 93
94 95 96 97 98 100 2 4
5 6 7 8 9 10 12 13 14 15
16 18 19 20 21 22 23 24
25 26 27 28 29 31 32 33

ప్రాక్టికల్స్‌లో మాత్రమే ఉత్తీర్ణులైనవారు:-

3 5 7 9 13 14 16 17 18
19 20 23 24 27 28 29 34
37 38 39 43 55 61 62 63
78 79 82 85 86 90 99 101
3 11 17 30.

ఉపాధ్యాయ సర్టిఫికెట్ పరీక్ష (నాన్ బేసిక్)

థియరీలో ప్యాసయినవారు:-

రెండవతరగతి: 2 3 11 12
13 20 21 23 24 29 31 40
65 66 72 76 85 89 99 103 7
10 11 15 18 20 21 22 25
26 29 37 54 56 57 63 64
65.

మూడవతరగతి:- 1 4 7 9 10
15 16 17 18 19 22 25 26
27 28 30 32 33 34 36 37
39 41 43 45 46 47 48 49
51 52 53 56 57 58 59 60
61 62 63 64 67 68 69 70
75 77 79 81 82 83 84 86
87 88 90 91 92 93 95 96
97 100 4 8 9 12 13 14 16
17 19 23 24 30 31 35 40
41 42 44 45 49 50 51 58
59 60 61 62 66

లేఖావళి

స్టేట్ కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొన్నవారు రాజకీయ బాధితులు కారా?

అయ్యా! [illegible]

తమ 9-7-9 నాటి గోలకొండ పత్రికలో, "రాజకీయ బాధితుల పిల్లలకు స్కాలరషిప్పులు" అనుశీర్షిక క్రింద వెలువడిన ప్రకటనలో భారత జాతీయ కాంగ్రెస్ వారు 1921,1931 1942లో నిర్వహించిన వుద్యమాలలో జైలుకెళ్లగాని, డిటెన్షన్ గాని, కనీసం ఆరుమాసాలైన అనుభవించినవారు- డిటెన్షన్‌లో చనిపోయినవారు, వైదైన సందర్భంగా నిహతులు, వురితీతకు గురిపబడినవారు, లాఠీ చార్జీవల్లగాని కాల్పులవల్లగాని శాశ్వతంగా అంగవైకల్యంపొందిన వారు, వుద్యమాల్లో పాల్గొన్నందువ వుద్యోగాలు, ఆస్తుల పోగొట్టుకొన్నవారు రాజకీయబాధితులు నిర్వచనంక్రింద వస్తారు అని ప్రభుత్వం వ్యాఖ్యానించినది

1947లో భారతదేశమంతా స్వతంత్రమైనను, భారతదేశంలోని కొన్ని సంస్థానాల అధిపతులు తామూ స్వతంత్రులమని నిక్కడమూ సర్దారుపటేలు గుణపాఠం వలన తోకలు ముడుచుకొనడము అందరెరిగినది.

1947 లోనే నూతనంగా కాంగ్రెసుపై నైజాంలో నిషేధం తొలగిన వెంటనే స్టేట్ కాంగ్రెస్ నాయకత్వంలో హైదరాబాదు ప్రజలు సాగించిన స్వతంత్రోద్యమంలో హైదరాబాద్‌లోని జాతీయ వాదులైనవారు పడిన కష్టాలు పొందని భంగపాటులులేవు. ఇత్తెహాదుల్ వారి మద్దతులో నైజాం ప్రభుత్వం పెట్టినబాధలువంటివి భారత నాయకులును ఇంగ్లీషువారి వలన ననుభవ మొందలేదు. బ్రిటిష్‌వారు అమానుషంగా ప్రవర్తిస్తే నైజాంగారు పల్చి పైశాచిక కాండవంచేసినారు. తోడిభారతీయులూ అవాడు హైదరాబాదు జాతీయవాదులు పడిన భంగపాట్లుచూచినవారే.

అయిననూ హైదరాబాదు ప్రభుత్వప్రకటనలో 1947 సంవత్సరంలో భారత జాతీయ కాంగ్రెస్ శాఖయైన స్టేట్ కాంగ్రెస్ నాయకత్వములో హైదరాబాదులో ప్రజలు సాగించిన జాతీయ వుద్యమ ప్రసక్తియేలేదు ఇది ఆశ్చర్యకరము.

కావున భారతజాతీయోద్యమమున కేమాత్రమూ యెందునూ తీసిపోని హైదరాబాద్ స్టేట్‌లోని 1947 లో జరిగిన వుద్యమమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి హైదర్వచనం క్రింద 47 వుద్యమంలో వచ్చినవారిని గూడా గుర్తించగలదని ఆశించుచున్నాము.

ఇట్లు

జి కె. మూర్తి

గూడ్సుబండి వాగెన్‌లు పట్టాలు తప్పుట

జబల్ పూర్ కాట్నీ సెక్షన్‌లపై

జబల్ పూర్, జూలై 13

గోసాల్పూర్ రైల్వేస్టేషన్ వద్ద విన్న గూడ్సుబండి యొక్క మూడు వాగెన్‌లు పట్టాలు తప్పిపోయినవిందువల్ల రైళ్ళ రాకపోకలకు నాల్గుగంటలపాటు అవరోధం ఏర్పడినది- ఇగోసాల్పూర్ స్టేషన్ జబల్‌పూర్ కాట్నీ సెక్షన్‌పై ఇక్కడికి 20మైళ్ళ దూరంలో కలదు.

సింగరేణి కాలరీ కార్మికసమ్మె

హైదరాబాద్, జూలై 13

తమకు రెండురోజులవేతనం యివ్వనందుకు నిరసనగా పని విరమించిన సింగరేణి కాలరీలలోని 850 మంది ఫిట్లర్లు వారికి జీతం చెల్లించబడుతుందని మేనేజిమెంటు హామీయివ్వగా జూలై 7వ పనిలో ప్రవేశించారు.

ప్రాక్టికల్స్‌లో ప్యాసయినవారు.

మొదటితరగతి: 24 57 65 76
134 142 145 150 163.

రెండవ తరగతిగ: 2 3 4 6 7 8
9 10 11 12 15 16 17 18
19 20 21 22 23 25 26 27
28 9 30 31 32 33 34 35
36 37 38 39 40 41 42 43
44 45 47 50 51 53 56 58
59 60 61 62 63 64 66 67
68 69 70 72 75 78 79 81
82 85 87 89 90 92 94 95
96 97 98 99 100 1 3 6 7
9 10 11 13 14 15 17 18
19 20 22 23 24 25 26 29
30 31 32 33 35 36 37 38
40 41 44 51 54 55 56 57
58 59 60 61 62 64 65 66.

మూడవ తరగతి: 1 5 13 14
46 48 49 52 54 55 71 73
74 77 80 83 84 86 91 93
102 4 5 8 12 16 21 27 28
39 43 46 47 48 49 52

వివిధ అంశాలలో డిస్టింక్షన్ లో ప్యాసయినవారు: 13 24 122
129 137 154 163 164

విక్టోరియా స్మారక గృహం పారిశ్రామిక పాఠశాల

శ్రీ మద్దూరు కామేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 13

లింగోజీగూడా (పరూర్ నగర్) పంచాయితీ సర్పంచ్ శ్రీ మద్దూరు కామేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు.

"పరూర్ నగర్ లోని విక్టోరియా స్మారక గృహం, పారిశ్రామిక పాఠశాల సంపూర్ణమైన ఉన్నత పాఠశాలగా రూపొందించబడింది. హెచ్. ఎస్. సి. తరగతిని తెరవడానికి యీ సంవత్సరం అనుమతి లభించినది. పాఠశాల హెడ్ మాస్టర్ గానూ స్మారక గృహం సూపరింటెండెంట్ గానూ మదర్సా ఆలియారిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎం. పోతన్, ఎం. ఎడ్. (లీడ్స్) యీనెలలో నియమించబడినారు.

స్వర్గీయ నిజాం 1905లో విక్టోరియారాణి స్మారకార్థం యీగృహాన్ని పాఠశాలను నెలకొల్పారు. అనాథలకు రక్షణ, విద్య యిందు కల్పించబడుతుంది. కోర్టులు,పోలీసులు పంపిన వారు యిందు చేర్చుకోబడుతారు.

ప్రభుత్వ ఉన్నతాధికారుల యాజమాన్యంలో యీ సంస్థ నిర్వహించబడుతున్నది విద్యాశాఖ కార్యదర్శి శ్రీ జి. వి. ఎల్. గ్విన్ (ఐ. సి. ఎస్) దీనికి అధ్యక్షుడు, రిటైర్డు ప్రధాన న్యాయమూర్తి నవాబ్ సయద్ జంగ్ బహదూర్ కార్యదర్శి, రాయ్ గురుదాస్ కోశాధిపతి.

ఒక శాస్త్రీయశిక్షణ కేంద్రంకూడ యీ గృహానికి చేర్చబడింది. గత 50 సంవత్సరాలుగా సమర్థవంతంగా నిర్వహించబడుతున్న యీసంస్థ బహుళార్థక ఉన్నత పాఠశాలగా రూపొందించడానికి తగి ఉన్నది.

గత నాలుగు సంవత్సరాలుగా ఆ ప్రాంత గ్రామాలలోని వారి విద్యావసరాలను యీ పాఠశాల తీర్చుచున్నది- ఇట్టి సంస్థకు ఆ ప్రాంత గ్రామస్తులు పరిపూర్ణ సహకారాన్నిచ్చి తోడ్పడాలి. తమ పిల్లల్ని వగరంలోని పాఠశాలలకు పంపడంలోగల యిబ్బందుల్ని తొలగించడానికి యీ పాఠశాలకు పంపడమే మార్గం.

ఎగుమతుల ప్రమాద రక్షణ భీమాకార్పొరేషన్

9 నెలలలో 159 పాలసీలు జారీ

బొంబాయి, జూలై 13

ఎగుమతుల ప్రమాద రక్షణ భీమా కార్పొరేషన్ రెండవ సంవత్సరంలో మొదటి 9 నెలలలోనూ ఈ కార్యకలాపాలు 1959జూన్ 30తో పూర్తయినాయి. ఈ9నెలలలోనూ తత్కార్పొరేషను 159 పాలసీలను జారీచేసింది, గత సంవత్సరం మొత్తానికి 146పాలసీలను జారీచేసింది.

భీమాచేసిన ఎగుమతి వ్యాపారులు ఈ 9 నెలలలోనూ రు- 2.96 కోట్లు విలువగల సరుకును ఎగుమతి చేశారు. గత సంవత్సరంలో యీ విధంగా ఎగుమతైన సరుకుల మొత్తం విలువ రు. 1 30 కోట్లు, ప్రీమియముల ద్వారా వచ్చిన ఆదాయం రు. 1.03 లక్షలు. తిరిగిచేటి ఆదాయం రు. 43.000 1959 జూన్ 30 వాటికి అమలులో వున్న పాలసీల మొత్తం సంఖ్య 198. వాటివల్ల రు. 6.64 కోట్లకు రక్షణ కల్పించబడింది.

ఈ కార్పొరేషను జారీచేసే పాలసీలను బ్యాంకులు అదనపు సెక్యూరిటీలుగా స్వీకరిస్తాయి. భీమాచేసిన ఎగుమతి వాణిజ్యరులు తాము ఎగుమతి చేసిన సరుకు విషయంలో ఏ రైలైనా క్లెయిము వుంటే తమ పెట్టుబడిపెట్టిన బ్యాంకులకు చెల్లించాలని అనుమతి పత్రాలు యిస్తూ వుంటారు- పై 9 నెలలలోనూ అట్టి అనుమతి పత్రాలు 1101 దాకా వచ్చాయి-

ఈ కార్పొరేషన్ 1954 అక్టోబరు 14వ పని ప్రారంభించినప్పటినుంచీ 2 క్లెయిములువచ్చాయి- రు-80,868.1 విలువగల రెండు క్లెయిముల విషయంలో ఆ మొత్తం చెల్లించబడింది- మిగిలిన రెండు క్లెయిముల విషయంలో ఎగుమతి వ్యాపారులు క్లెయిము దరఖాస్తులను పూర్తిచేసి యింకావంపలేదు- ఈ రెండు క్లెయిముల మొత్తం రు- 44.076.33 క్లెయిము ఫారాలు అందిన తర్వాత సొమ్ము చెల్లిస్తారు-

సోవియట్ దేశంలోనిక్కు ఉత్పత్తి

75 శాతం పెరుగుదల

బర్నివాల్, జూలై 13

సాలీనా 45 మిలియన్ మీటర్ల పొడవు నిల్కు గుడ్డను ఉత్పత్తి చేయగల ఒక మిల్లు బిసిక్ అనే సైబీరియన్ నగరంలో నిర్మింపబడింది- ఈమిల్లులో అధునిక రకరకాలకి చెందిన 3,000 మగ్గాలు ఉంటాయి.

సప్తవర్ష ప్రణాళికా కాలములో నిల్కుగుడ్డల ఉత్పత్తి 75 శాతం పెంపొందుతుంది. కృత్రిమ పట్టు నిల్కు దారాన్ని ఉత్పత్తిచేసే 30 ఫ్యాక్టరీలు ఈ కాలంలో నిర్మింపబడుతాయి.

విక్టోరియా స్మారక గృహం పారిశ్రామిక పాఠశాల

శ్రీ మద్దూరు కామేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 13

లింగోజీగూడా (పరూర్ నగర్) పంచాయితీ సర్పంచ్ శ్రీ మద్దూరు కామేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు.

"పరూర్ నగర్ లోని విక్టోరియా స్మారక గృహం, పారిశ్రామిక పాఠశాల సంపూర్ణమైన ఉన్నత పాఠశాలగా రూపొందించబడింది. హెచ్. ఎస్. సి. తరగతిని తెరవడానికి యీ సంవత్సరం అనుమతి లభించినది. పాఠశాల హెడ్ మాస్టర్ గానూ స్మారక గృహం సూపరింటెండెంట్ గానూ మదర్సా ఆలియారిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎం. పోతన్, ఎం. ఎడ్. (లీడ్స్) యీనెలలో నియమించబడినారు.

స్వర్గీయ నిజాం 1905లో విక్టోరియారాణి స్మారకార్థం యీగృహాన్ని పాఠశాలను నెలకొల్పారు. అనాథలకు రక్షణ, విద్య యిందు కల్పించబడుతుంది. కోర్టులు,పోలీసులు పంపిన వారు యిందు చేర్చుకోబడుతారు.

ప్రభుత్వ ఉన్నతాధికారుల యాజమాన్యంలో యీ సంస్థ నిర్వహించబడుతున్నది విద్యాశాఖ కార్యదర్శి శ్రీ జి. వి. ఎల్. గ్విన్ (ఐ. సి. ఎస్) దీనికి అధ్యక్షుడు, రిటైర్డు ప్రధాన న్యాయమూర్తి నవాబ్ సయద్ జంగ్ బహదూర్ కార్యదర్శి, రాయ్ గురుదాస్ కోశాధిపతి.

ఒక శాస్త్రీయశిక్షణ కేంద్రంకూడ యీ గృహానికి చేర్చబడింది. గత 50 సంవత్సరాలుగా సమర్థవంతంగా నిర్వహించబడుతున్న యీసంస్థ బహుళార్థక ఉన్నత పాఠశాలగా రూపొందించడానికి తగి ఉన్నది.

గత నాలుగు సంవత్సరాలుగా ఆ ప్రాంత గ్రామాలలోని వారి విద్యావసరాలను యీ పాఠశాల తీర్చుచున్నది- ఇట్టి సంస్థకు ఆ ప్రాంత గ్రామస్తులు పరిపూర్ణ సహకారాన్నిచ్చి తోడ్పడాలి. తమ పిల్లల్ని వగరంలోని పాఠశాలలకు పంపడంలోగల యిబ్బందుల్ని తొలగించడానికి యీ పాఠశాలకు పంపడమే మార్గం.

ఎగుమతుల ప్రమాద రక్షణ భీమాకార్పొరేషన్

9 నెలలలో 159 పాలసీలు జారీ

బొంబాయి, జూలై 13

ఎగుమతుల ప్రమాద రక్షణ భీమా కార్పొరేషన్ రెండవ సంవత్సరంలో మొదటి 9 నెలలలోనూ ఈ కార్యకలాపాలు 1959జూన్ 30తో పూర్తయినాయి. ఈ9నెలలలోనూ తత్కార్పొరేషను 159 పాలసీలను జారీచేసింది, గత సంవత్సరం మొత్తానికి 146పాలసీలను జారీచేసింది.

భీమాచేసిన ఎగుమతి వ్యాపారులు ఈ 9 నెలలలోనూ రు- 2.96 కోట్లు విలువగల సరుకును ఎగుమతి చేశారు. గత సంవత్సరంలో యీ విధంగా ఎగుమతైన సరుకుల మొత్తం విలువ రు. 1 30 కోట్లు, ప్రీమియముల ద్వారా వచ్చిన ఆదాయం రు. 1.03 లక్షలు. తిరిగిచేటి ఆదాయం రు. 43.000 1959 జూన్ 30 వాటికి అమలులో వున్న పాలసీల మొత్తం సంఖ్య 198. వాటివల్ల రు. 6.64 కోట్లకు రక్షణ కల్పించబడింది.

ఈ కార్పొరేషను జారీచేసే పాలసీలను బ్యాంకులు అదనపు సెక్యూరిటీలుగా స్వీకరిస్తాయి. భీమాచేసిన ఎగుమతి వాణిజ్యరులు తాము ఎగుమతి చేసిన సరుకు విషయంలో ఏ రైలైనా క్లెయిము వుంటే తమ పెట్టుబడిపెట్టిన బ